వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 12, డిసెంబర్, 2022 16 పేజీలు

## బొడ్రాయిపండుగ మహోత్సవంలో మంత్రి దయాకర్‌రావు



16లో..

# తూలుతూ.. తోలుతూ..




రెండవసారి తాగి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జైలుకే

2 లో..

వరంగల్ క్రైం, ప్రభాతవార్త :
జిల్లాలో కొందరు మద్యానికి బానిసవుతున్నారు. పరిస్థితులతో కూడా సంబంధం లేకుండా తన వ్యక్తిగత ఆనందమే ముఖ్యమైనట్లుగా వ్యవహరిస్తూ కుటుంబాన్ని మర్చిపోతున్నారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు మరీ ఎక్కువ అవుతున్నాయి. ఇలా పట్టుబడిన వారికి న్యాయస్థానంలో సుమారు ప్రతి వ్యక్తి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విదిస్తుండగా, రెండవసారి తాగి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్షకు గురవడము జరుగుతుంది.

## కాల్వను తవ్వారు... పనులు ఆపారు..!



16వ పేజీలో...

**ప్రయాణికుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు**

ప్రభాతవార్త- చెన్నారావుపేట:
రహదారి చెంతనే తీసిన కాల్వ అసంపూర్తిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గ్రామ చెంతనే గత నెల రోజుల క్రితం యంత్రాల సహాయంతో కాల్వ తవ్వారంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ విధేయులమే

మాజీ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు

వివరాలు 2 లో..

వరంగల్, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ విధేయులుగానే ఉన్నామని అంకిత భావంతో పని చేశామని మాజీ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. ఎ.ఐ.సి.సి విడుదల చేసిన ప్రదేశ్ కమిటీలో తనకు సముచిత స్థానం కల్పించకపోవడంపై అధిష్టానం పునరాలోచించాలని ఎ.ఐ.సి.సికి ఒక లేఖ విడుదల చేశారు. తను తన భర్త బలమైన బిసి సామాజిక వర్గానికి చెందిన వారమని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా దంపతులకు అన్ని వర్గాల్లో సముచిత స్థానం ఉందని తెలిపారు. మూడు దశాబ్ధాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎంపిపిగా మొదలైన కొండ దంతుల రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా లోకల్ బాడీనుండి ఎన్నిక కావడం జరిగిందని, ఒకసారి మంత్రిగా చేసి అప్పటి రాజకీయ పరినామాల్లో బాగంగా మాటకు కట్టుబడి పార్టీకోసం రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ విధేయులమే

## మాజీ మంత్రి కొండా సురేఖ మరళీధర్ రావు



(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, భూపాల్‌పెల్లి, నర్సంపేట, పాలకుర్తి నియోజక వర్గాల్లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రంలోనే తమకంటూ ఓ గుర్తింపు ఉందని వివరించారు. మేము ఏరోజు పార్టీకి ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు చేయలేదని, వరంగల్ జిల్లాకు సంబందించిన ఒక్క నాయకునికి ఎ.ఐ.సి.సి లో స్థానం కల్పించక పోవడం తమకంటే నిన్న గాక మొన్న పార్టీకి వలస వచ్చిన శాసన సభ్యునిగా కూడా అవకాశం రాని వారికి అవకాశం కల్పించడం బాదాకరం అని అన్నారు.

రాజకీయ అవగాహన లేని వారితో నాటు నాలాంటి వారికి నామినేట్ చేయడం అవమానంగా ఉందని భావిస్తున్నామని, దీనికంటే పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా కొన సాగడం సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నామని ఎప్పటికైనా అలాగే కొనసాగుతామని అన్నారు. ఎ.ఐ.సి.సి వేసిన తెలంగాణ ప్రదేశ్ కమిటీలో ఇచ్చన ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా కొనసాగలేనని అందుకే రాజీనామ చేస్తున్నానని నా బయోడేటా కూడా దీనితో జతపరుచు తున్నానని నేను నిర్వహించిన పదవులు, అనుభవించిన హోదాలు గమనించ గలరని విజ్ఞప్తి చేశారు.

# తూలుతూ.. తోలుతూ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిరోజు 80 నుంచి 100 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో రెండు నుంచి ముగ్గురు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరుకుతున్నారని అలాగే లైసెన్స్ లేనివారు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తుంటారని వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న సంఘటనలు క్రమంగా పెరుగుతున్నాయి. సరిగ్గా నడవలేని పరిస్థితుల్లో తమ వాహనాలు నడపడం ప్రమాదకరం, అయినా వారు తాగి వాహనాలను నడిపిస్తూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నారు.

**ప్రమాదాలకు గురవుతున్నారు..:**

తనిఖీల్లో 30 మిల్లీ గ్రాములు అయితే అంత పెద్దగా అభ్యంతరం ఉండదు. అదే ఒకవేళ అంతకు మించి మద్యం సేవించి మోటార్ వాహనం నడిపితే చట్టంలోని సెక్షన్ 185 ప్రకారం కేసు నమోదు చేసేందుకు పోలీసులకు ఆస్కారం ఉంది. శివారు పట్టణ దాబాల్లో, మద్యపాన నిషేధం విధించినప్పటికీ కొన్నిచోట్ల గుట్టుచప్పుడు కాకుండా మద్యాన్ని మద్యం ప్రియులకు సరఫఌా చేస్తూనే ఉన్నారు. జనసంచారం లేని మైదానాలు, శివారులు ప్రాంతాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు తాగుబోతులకు అడ్డాగా మారాయి. జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులో రాత్రివేళలో ఆరుబయట తాగేస్తున్నారు. లే అవుట్ల కోసం ఏర్పాటు చేస్తున్న వెంచర్లను చాలామంది మద్యపానానికి ఉపయోగించు ుకుంటున్నారు. యువకులు మితిమీరిన మద్యం తాగి వాహనాలను నడుపుతుండడం ఆందోళనకు గురిచేస్తుంది. స్వీయ నియంత్రణ లేని పరిస్థితుల్లో వాహనాలను నియంత్రించలేక మద్యం ప్రియులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.

మద్యం ప్రియులకు జైలు శిక్షకు అవకాశం...: మద్యం తాగి పట్టుబడితే ఎంతో కొంత చెల్లించో లేక ఎవరి సిఫారసుతో అక్కడి నుంచి బయటపడే అవకాశం వారికి ఇప్పుడు లేదు. పక్కా ఆధారాలతో పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. న్యాయస్థానాలు సైతం ఈ విషయంపై సీరియస్‌గా దృష్టిసారిస్తున్నాయి. మద్యం పరిమితి సందర్భానుసారంగా జరిమానా విధించడం ఆ కేసు తీవ్రత ఆధారంగా జైలు శిక్ష కూడా వారికి విధిస్తున్నాయి.

# గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*



గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన ఆదివారం మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండలంలో ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోరే భాస్కర్ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. కోరే భాస్కర్ మృతితో ఆగామోత్కూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మాజీ సర్పంచ్ మరణవార్త తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ హుటాహుటీన ఆగామోతూ ్కర్ గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరే భాస్కర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునుగోటి యాదగిరి, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్, వితంతువులకు దుస్తులు పంపిణి

## కాంగ్రెస్ శ్రేణులు

*చండూరు టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరుమండలం గుండ్లపల్లి గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గురుపాటి గణేష్ విద్యార్థులకు బుక్స్, పలకలు ,పెన్సిల్స్, అందజేశారు. అదే విదంగా వితంతువులకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కురుపాటి శ్రీను, కటుకూరి రంగారెడ్డి,కురుపాటి లక్ష్మయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

## ....... ఎంపికోమటిరెడ్డి

*నల్లగొండ టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఆదివారం భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాషపాక కళ్యాణి, కొరివి మహేష్, చెరుపల్లి నిహారికలకు ఒక్కొక్కరికి 75వేల చొప్పున లక్ష 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# శబరిమలై వెళ్తున్న అయ్యప్ప స్వాములు

*సూర్యాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

భక్తి శ్రద్ధలతో మాలాధారణ స్వాములు పూజలు నిర్వహించు కొని స్వామి దీవెనలు పొందాలని ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర సహిత, త్రి శక్తి, అయ్యప్ప, ఆంజనేయ స్వామి దేవాలయంలో 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ 41 రోజులు అయ్యప్ప స్వామి మాలాధారణ అనంతరం ఇరుముడికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాల మతాలకతీతంగా అయ్యప్ప పూజలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అయ్యప్ప మాల ధారణ వలన స్వాములకు జీవితంలో సత్ప్రవర్తన లభిస్తుందని, జీవన విధానంలో మార్పు వస్తుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ వేసి సత్ప్రవర్తన విధానాన్ని అవలంబించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ఎలిమినేట్ రమేష్, ఎర్రం శెట్టి సతీష్, కేక్కిరేణి శ్రీనివాస్, ఎర్రంశెట్టి లక్ష్మణ్, రేపాల లక్ష్మణ్, రాకేష్ రెడ్డి,చెంచల నిఖిల్, రెండో వార్డ్ కౌన్సిలర్ గౌరయ్య, చెంచల శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి వంశీ, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి దూత ఏసుక్రీస్తు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



ప్రపంచ శాంతి దూత యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని సంఘ కాపరి దేవదానం అన్నారు శనివారం రాత్రి మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి తెలుగు బాప్టిస్ట్ చర్చి సంగంఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు మీసాల పవన్, పొడపంగి ప్రసాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, కేక్ కటింగ్ చేసి సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ సృష్టికర్త ప్రభువు యేసుక్రీస్తు అని ఆయన యొక్క పుట్టినరోజు జరుపుకోవడం సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల రమణ దేవయ్య పాస్టర్లు పొడపంగి సునీల్ బాబు, అంతోని, ప్రసాద్ , సంఘ అధ్యక్షులు ఒగ్గు సామెల్ , సంఘ సబ్యులు పొడపంగి సామ్యూల్ ,కొండేటి రత్నం ,మీసాల పిచ్చయ్య మీసాల రాములు ,పొడపంగి జనార్ధన్, పొడపంగి చిన్న ఆనందం, మీసాల యాకోబు పొడపంగి జాషు ,జేమ్స్, లోకేశ్వరి అరుణ, కీర్తి ,స్వాతి, మేరమ్మ, జయమ్మ, సరిత ,పద్మ ,వెంకటమ్మ ,మనెమ్మ,, సంఘ సబ్యులు పాల్గొన్నారు

# శబరిమల స్పెషల్ బస్సు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

శబరిమల అయ్యప్పస్వామి దర్శనం కొరకు దతాయిపల్లి గ్రామానికి చెందిన దేవరుప్పుల మల్లేష్ గురు స్వామి ఆధ్వర్యంలో 36 మంది అయ్యప్ప భక్తులు ఆదివారం యాదగిరిగుట్ట డిపోకు చెందిన సూపర్ లగజరీ బస్సు ద్వారా అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరినారు. ఈ బస్సులో పుష్ బ్యాక్ సీట్లతో పాటు, ఆడియో, వీడియో సౌకర్యం కలదు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమానాయక్, కో ఆర్డినేటర్ జి.ఎన్.రావ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా పడిపూజా మహోత్సవం

## హాజరైన ఎంపి కోమటిరెడ్డి

*నల్లగొండ టౌన్,11డిసెంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం స్వామివారికి మండల పూజ నిర్వహించారు.పూజా కార్య క్రమానికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు మద్యకూర్చుని అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డిప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ ఆస్వామివారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షలు గుమ్మల మోహన్‌రెడ్డి, కమిటి నాయకులు కొలనుపాక రవికుమార్,శ్యాగురూజి,కలీపన్ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా విజయవంతం చేయాలి

*చిట్యాల,11డిసెంబర్, ప్రభాత వార్త:*

ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్ పెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్‌చిట్యాల మండల అధ్యక్షులు పోలేపల్లి సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొలుగూరి నాగరాజు మాదిగ, ఉప్పాలపల్లి సైదులు మాదిగ, ఏర్పుల నరేష్‌మాదిగ, రుద్రవరంస్వామి మాదిగ, జిట్ట రమేష్ మాదిగ, బాకి గణేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బాదిత కుటుంబానికి అండగా ఉంటాం

పరకాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్ కుక్కల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు మాదారం దళితవాడలో నివాసం ఉంటున్న సూదమల్ల సమ్మక్క పెంకుటిల్లు శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదానికి గురికాగ ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి సహకారంతో కుటుంబానికి తక్షణ సహాయం నిమిత్తం రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జయంత్‌లాల్, రాజభద్రయ్య మాట్లాడుతూ బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే అర్హులైన పేదలందరికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కంటించాలని స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు వెంటనే మంజూరు అన్నారు. పరకాల ఎమ్మెల్యే బాదిత కుటుంబం సూదమల్ల సమ్మక్క కుటుంబానికి తక్షణం సహాయం పది లక్షలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు కావస్తున్న పరకాల పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని రాజిపేట, పరకాల, దళిత కాలనీ, పరకాలలోని నిరుపేదలకు స్థానిక ఎమ్మెల్యే ఒక డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు కానీ, ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు దళితులకు తెలంగాణ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్థిక సాయం గాని అందించిన దాఖలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, జిల్లా నాయకులు మామిళ్లపల్లి సారంగపాణి, పరకాల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, బిజెపి పరకాల పట్టణ నాయకులు మెంతుల సురేష్, బలభద్ర రాజు, ట్యూనిటీ, గంగుబాయి, జూపాక ప్రదీప్, లింగమూర్తి పాల్గొన్నారు.

## నామకరణకు హాజరైన ఇనగాల

పరకాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆదివారం పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఫర్విన్‌సుల్తానా- అలీ కుమారుడి నామకరణ కార్యక్రమానికి హాజరై వారిని ఆశీర్వదించి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి, గూడెప్పాడ్ ఎంపిటిసి రజినికర్‌రెడ్డి, నర్సక్కపల్లి, ఎంపిటిసి బుర్ర దీప-దేవేందర్, చందుపట్ల రాజీరెడ్డి, మచ్చ సుమన్, ఇనగాల యువసేన జిల్లా అధ్యక్షులు బొజ్జా బాను, ధర్మల శ్రీను, రాకేష్, 15వ డివిజన్ అధ్యక్షులు ఎల్లగొండ ప్రవీణ్, దూపాకి సంతోష్‌కుమార్, ఓ.రాజు, వల్లెం సుధాకర్, మహిపాల్‌రెడ్డి, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాల కోసం ఆరాటం

**-అందుకే ఈ ఆరాటం**

**-సాధించే వరకు ఉద్యమం**

పరకాల-ప్రభాతవార్త



నిలువ నిడలేని నిరుపేదలు జానెడు జాగా కోసం ఆరాపడుతున్నారు. అందుకోసం నిరాశ్రయులైన తాము వేసుకున్న గుడిసెల జాగా తమ పరం చేయాలని పోరాటం కొనసాగిస్తున్నారు. ఇళ్ల స్థలాల కోసం నెల్లాళ్లుగా వారి ఉద్యమం కొనసాగడం గమనార్హం. పరకాల పురపాలక సంఘం పరిధిలోని కొత్తకుంట ప్రస్తుతం చదును చేయడంతో ఖాళీ స్థలంగా మారిపోయింది. పరకాల శివారులోని కొత్తకుంటలో 9 ఎకరా భూమిలో నిరాశ్రయులు గుడిసెలు వేసుకొని అక్రమనకు పూనుకున్నారు. దీంతో ఒక దశలో ఆ గుడిసెలు రెవెన్యూ అధికారులు, పోలీసులు కలిసి ఆ గుడిసెలను తొలగించడం జరిగింది. ఆయన తాము చేస్తున్న పోరాటాన్ని పట్టు వదలని విక్రమార్కుడిలా ఆందోళన కొనసాగిస్తున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు వివిధ రకాల ప్రదర్శనలతో గుడిసెల సాధన కోసం నిరాశ్రయులు తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆ నిరాశ్రయులకు ఆసరాగా సిపిఐ పార్టీ వెన్ను దన్నుగా నిలబడి అండగా ఉంది. గతంలో పరకాలలోని ఎంపీడీవో కార్యాలయం వెనుకవైపు గల కుంటను చదును చేయగా ఆ ప్రాంతంలో కొందరు గుడిసెలు వేసుకొని పాగా వేయడంతో కొందరికి జాగా కేటాయించడం ఇక్కడ ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఆ ఉదంతాన్ని ఆసరా చేసుకొని నిరాశ్రయులు ఆశతో తమ ఉద్యమాన్ని ఉధృతం చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఎలాగు ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో నిరాశ్రయుల ఆశ నెరవేరుతుందని ఆశిస్తూ నిరాశ్రయ ఉద్యమం కొనసాగిస్తుండడం విశేషం.

# పార్టీ మారి..ఛాలెంజ్ చేసి..

**-చేరిన పార్టీకి భరోసా!**

**-ఒక నేత వ్యూహాత్మక ప్రచారం**

పరకాల-ప్రభాతవార్త

ఆ నేత ఇన్నాళ్లు అధికార పార్టీలో కీలక నేతగా ఉన్నాడు. అనూహ్యంగా పార్టీ మారాడు. తాను చేరిన పార్టీకి చాప కింద నీరులా తనదైన రీతిలో అంతర్లీనంగా ప్రచారం కొనసాగిస్తున్నాడు. పార్టీ మారిన తర్వాత మరీ ఛాలెంజ్ చేసి తన తడాఖా ఏమిటో చూపిస్తానని సవాలు సైతం విసిరాడు. ఆ ఛాలెంజ్‌ను నిలబెట్టుకోవడానికి పరకాల నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటిస్తూ తనదైన ముద్ర వేసుకుంటున్నాడు. ఒక పర్యాయం కొన్నాళ్ల పాటు ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయనకు అధికార పార్టీలో తగిన గుర్తింపు లేదనే భావనతో ఆయన పార్టీ మారినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ క్రమంలో తను విసిరిన సవాల్‌ను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ప్రధానంగా తన సామాజిక వర్గాలకు చెందిన వారిని తొలత ప్రసన్నం చేసుకుంటున్నట్లు సమాచారం. అలాగే తన పరిచస్తులు, స్నేహితులైన వారిని సమీకరించుకుంటూ వారి మద్దతు కూడగట్టుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే తను ఛాలెంజ్‌గా తీసుకున్న ఆయన పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తన పార్టీ ప్రచారాన్ని కొనసాగించడం గమనార్హం. గతంలో టిడిపిలో కొనసాగిన నేత తిరుగులేని నేతగా ఎదిగాడు. తదనంతరం మారిన రాజకీయ పరిణామాలతో టీఆర్‌ఎస్‌లో చేరి జెడ్పీటీసీగా గెలుపొంది, ఏడాదిన్నార పాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. తదనంతరం టికెట్ ఇవ్వకపోవడంతో సరైన ప్రధాన్యత లేకపోవడంతో పార్టీ మారాలని నిశ్చయించుకున్నట్లు అతని అనుచరులు పేర్కొనడం గమనార్హం. దీంతో ఆయన బిజెపి పార్టీలో చేరిన సందర్భంగా సొంత ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తన తడాఖా చూపిస్తానని సవాలు కూడా విసిరారు. కాగా ఆయన అనుమాయులు సైతం తదాస్తు అంటున్నారు.

# పేదల ఆరోగ్యానికి సర్కారు భరోసా

**-లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్**

**చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**

పరకాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త



పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్‌తో తెలంగాణ సర్కారు భరోసా అందిస్తుందని పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఆయన నివాసంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన 35 మంది అబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 10,91,000 రూపాయల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్‌తో తెంగాణ సర్కారు భరోసా అందిస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలు సీఎంఆర్‌ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదలు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్ధేశ్యంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ హేమలతను సన్మానించిన సుప్రీం కోర్టు జడ్జి




రాయపర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సుప్రి కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమాకోహ్లీ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని నోవాబెల్ హోటల్‌లో నిర్వహించిన మహిళా సాధికారత అనే అంశంపై జరిగిన సదస్సులో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమకోహ్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామ సర్పంచ్ గాదె హేమలతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. గ్రామీణాభివృద్ధికి పాటుపడిన తనను గుర్తించి తనకు అవార్డు అందించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హీమా కోహ్లీకి ధన్యవాదాలు తెలిపారు.

# ఆక్రమణలను తొలగిస్తే ఆనవాళ్ళేవి ?

- పనులు చేయకుండానే నిధుల ఖర్చు చూపారన్న చెన్నూరి
- కలెక్టర్‌కి ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం
- తనకింకా బిల్లులు చెల్లించాలంటూ ఎర్త్‌మూవర్ ఆందోళన
- అశ్వారావుపేట పంచాయతీని చుట్టుముడుతున్న వివాదాలు



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీని వివాదాలు కమ్మేస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా అప్రదిష్టపాలైపోతున్నది. వ్యవస్థాగత లోపాలో..,సర్దుబాట్లో..,ప్రతీ వ్యవస్థలో సవాలక్ష ఉంటాయి. కానీ రెండోకంటికి తెలియకుండా పనికానిచేస్తుంటారు. ఇప్పుడిక్కడ అలా కాదు. ఓ రూ.10 లక్షల పనులు చేశారో లేదో..,వందకోట్ల ఖర్చుపెట్టినప్పుడు కూడా రాని సంక్షోభం వచ్చిపడింది. అందుకు కారణం ఈ డబ్బుని క్రమపద్ధతిలో వాడకపోవడమే అనే విషయాన్ని ప్రభాతవార్త ఇప్పటికే చెప్పడం జరిగింది. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ అధికారాలనే హైజాక్ చేసేసి..,గ్రామ పంచాయతీ లు తీసుకున్న నిర్ణయాలు ఈరెండు శాఖలకు చుట్టుకోవడం ఖాయమనే భావనలు సీనియర్ ఆఫీసర్లనుంచే వ్యక్తమవుతున్నాయి. అదొక అంశం. అదెలాగూ "ప్రొసీజర్స్ డీవియేట్" చేసినందుకు శాఖాపరమైన చర్యలు తప్పవు. ఎందుకంటే..,ఎవరికైతే బిల్లుల బకాయిల చెల్లింపు కావాల్సి ఉన్నదో..,వారే దీనికోసం పాకులాడతారు. అందువల్ల తప్పించుకునే అవకాశం ఉండదు. ఇదిలా ఒవైపు సాగుతుండగా..,గ్రామ పంచాయతీకి ఇప్పుడు ఇంకో చిక్కొచ్చిపడింది. రైతు సంఘ నాయకులు చెన్నూరి.రామకృష్ణ మరో బాంబు పేల్చారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన కొందరు పత్రికలవారితో ఫోన్‌లో మాట్లాడారు. అసలు అశ్వారావుపేట పట్టణంలో "ఆక్రమణల తొలగింపు" కార్యక్రమమే నిర్వహించలేదని, ఆపేరుమీద బోగస్ బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇది ఇప్పుడు చాలా ఆసక్తికర అంశం.

**ఆక్రమణలు తొలగిస్తే ఆనవాళ్ళేవి ?**

చెన్నూరి.రామకృష్ణ చేస్తున ్న ఆరోపణలను గమనిస్తే..,అందర్నీ ఆలోచింపజేసేవిధంగా ఉన్నాయి. ఆయనేమంటారంటే..,ఆయన మాటల్లోనే చూస్తే..," అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో గత కొద్దిరోజులుగా, ఆక్రమణల తొలగింపు కోసం చేసిన ఖర్చు తాలూకు బిల్లులంటూ రభస జరుగుతున్నది. ఎప్పుడో 2020 లో ఈ పనులు చేశారంటున్నారు. భద్రాచలం-జంగారెడ్డిగూడెం-ఖమ్మం మార్గంలో పలు వ్యాపారసముదాయాల ముందు పేరుకుపోయిన దురాక్రమణలను తొలగించి, ట్రాఫిక్ సమస్యను నివారించామన్నారు. ఇందుకోసం రూ.10లక్షల మంజూరీలన్నారు. ఇందులో సగం పేమెంట్ చేసేశామన్నారు. మరి ఇంతా చేసిన తరువాత, ఎవరైనా సరే ఇప్పుడు అశ్వారావుపేట రండి చూద్దాం. గ్రామ పంచాయతీ-ఆర్అండ్‌బి కలిసి చేశామంటున్న ఆక్రమణల తొలగింపుల కనీస ఆనవాళ్ళు లేవు. దుకాణాల ముందు ఎక్కడి షెడ్లు అక్కడే ఉన్నాయి. ఎక్కడ పోగుపడ్డ మట్టి అక్కడే ఉన్నది. అంటే రూ.5లక్షల చిల్లర నిధులను అప్పనంగా తినేశారని తాను ఆరోపిస్తే ఏ సమాధానం చెబుతారు. దీనిపై తాను స్వయంగా పట్టణ పౌరుడి హోదాలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయబోతున్నాను"..., ఇది ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్. దీన్ని కాదంటే ఒక సమస్య, అవునంటే అంతా సమస్య. చాలా రంజుగా ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం. అసలు పనులే చేయకుండా బిల్లులు డ్రా చేశామని చెప్పలేరు. అది అసంభవం. లేదు..,లేదు..,చేశాముకానీ, ఎవరి బిల్లులు వాళ్ళ తీసేసుకున్నాక, తిరిగి వ్యాపార సముదాయాల వద్ద ఆక్రమణలు యదావిధిగా వచ్చాయనీ చెప్పలేరు ఇలా చెబితే..,ఆక్రమణలు మొదలయినప్పుడు అడ్డుకోకపోవడం కూడా పంచాయతీది తప్పవుతుంది. లక్షలాది రూపాయల పంచాయతీ ధనాన్ని "ఆక్రమణల తొలగింపు అనే ఓ విఫల ప్రయత్నానికి" తగలేసినట్లవుతుంది.

**తనకింకా బిల్లులు రావాలంటున్న ఎర్త్‌మూవర్ :**

ఈసమస్యలన్నీ ఇలా నలుగుతుంటే..,గోరుచుట్టుమీద రోకలిపోటు మాదిరి సంపంగి.రామాంజనేయులు అనే ఒక ఎర్త్‌మూవర్ మళ్ళీ తెరమీదికొచ్చారు. తనకింకా రూ.1.50 లక్షలకు పైగా పేమెంట్ రావాలని, తనవద్ద ఇందుకు సంబంధించి లెక్కలన్నీ ఉన్నాయంటూ ఆయన కొందరు పత్రికలవారికి తెలిపారు. తాము ఫైనాన్స్‌లమీద ఆధారపడి జెసిబిలు, డోజర్లు, కొనుక్కుని ఇలా పనులు చేసి "ఈఎంఐ" లు చెల్లించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండేళ్ళనుంచీ బకాయిలు పెడితే పేదలం ఎలా బతకాలని ఆయన నిలదీశారు. తక్షణం తన బిల్లుని చెల్లించకపోతే..,తాను కలెక్టర్‌ని అబ్యర్థిస్తానని చెప్పారు. ఇలా పంచాయతీవారు ఎంతమందికి బకాయి ఉన్నారో..,అంతా గందరగోళంగా ఉన్నది. ఈ వ్యవహారం రోజురోజుకీ ముదిరి పాకాన పడుతున్నది. పంచాయతీ తీర్మానం తరువాత, పిఆర్ వారు ఎగ్జిక్యూషన్ చేయడానికి తిరస్కరించిన దగ్గర్నుంచీ, అసలు దీని ప్రొసీజర్ ఏమిటి ? ఓ ఆర్అండ్‌బి కిందిస్థాయి ఉద్యోగి చెప్పినట్లు "బిట్లుకింద" విడగొడితే, అందుకు పంచాయతీ తీర్మానం లేకుండా, ఏవిధంగా మెజర్ చేశారు ? ఎంబిల్లో నామినేషన్స్ లేకుండా ప్రత్యేకమైన వ్యక్తులకు బిల్లులు ఎలా చెల్లించారు ? అనే అంశాలన్నీ వెలుగులోకి రాబోతున్నాయి.

# అన్ని కులాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- అన్ని వేళల పెరిక సంఘానికి అండగా ఉంటా
-మణుగూరు పెరిక సంఘం ఆత్మీ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ రేగా




**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్11:**

అన్ని కులాల ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని, అన్ని వేళల పెరిక సంఘం అభివృద్ధికి అండగా ఉండి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం తొగ్గూడెంలోని సమ్మక్క సారక్క ఆలయం వద్ద పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. పెరిక సంఘం అభివృద్ధికి తన సహకారం అన్ని వేళలా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పెరిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, జడ్పీటీసీ పోశం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం.!

## డీసీసీగా పొదెం వీరయ్య నీయామకం పట్ల హర్షం

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మండల ర్యాలీ నిర్వహించారు.అనంతరం బాణాసంచా కాల్చారు.ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ..టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నూతన జవసత్తువలు నింపుకొని,రెట్టింపు ఉత్సాహంతో పట్టాలెక్కి పరుగులు పెట్టేందకు సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది.ఎన్నికల కోసం కాకుండా పార్టీ శ్రేణుల్లో భరోసా నింపి బలోపేతమే లక్ష్యంగా నవనిర్మాణం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. మిట్టపల్లి నితిన్,చందా రత్తమ్మ,నాగ బండి వెంకటేశ్వర్లు,కునుసోత్ సాగర్.చందా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మట్టి 'పుష్ప'

- నా మాటకు తీరుగేలేదు..
- అంటూ ప్రగల్బాలు
- కీలకశాఖల ఔధార్యంతో....
- మండలంలో యధేశ్చగా
- సాగుతున్న ఎర్రమట్టి దందా




**దమ్మపేట రూరల్ ,డిశంబర్11 ప్రభాతవార్త :**

మండలంలో ఉన్న రెండు కీలకశాఖల అధికారులను తన గుప్పెట్లో ఉంచుకొని, తన మాటకు ఎదురేలేదంటూ అర్ధరాత్రి, అపరాత్రి తేడా లేకుండా యదేశ్చగా ఎర్రమట్టి తోలకాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించినా సరే... అవసరమైతే రాజదాని లెవల్ లో ప్రజా ప్రతినిధులు తమకు తెలుసునంటూ, ' ఎవరొచ్చి అడుగుతారో చూద్దాం ' అనే ధోరణితో ఇష్టారాజ్యంగా అక్రమ ఎర్రమట్టిని దోచుకుంటున్నారు. ఈ విషయమై గత నాలుగు రోజులుగా మండలంలో హాట్ టాపిక్ నడుస్తుంది. ఇప్పటి వరకు మనం గంధం చెక్కల స్మగ్లర్ల పేర్లు, రియల్ ఎస్టేట్ దందాలు, గనుల అక్రమ వ్యాపారాలు వంటి స్మగ్లింగ్ వ్యాపారుల గురించి వినే ఉంటాం. కానీ ఈ ఎర్రమట్టి దందా స్మగ్లర్ల గురించి తెలుసుకోవాలంటే ' మట్టిపుష్ప' కథనం చదవాల్సిందే. ఈ ప్రాంతంలో ఎక్కువశాతం ఎజేన్సీ గిరిజన ప్రాంతం ఐనందున ఇక్కడ వ్యాపారాలు చేయాలంటే తప్పనిసరిగ్గా ఏజెన్సీ అనుమతులు ఉండాలి .కానీ అవేమీ కొన్ని వ్యాపారాలకు, వ్యవసాయాలకు పట్టవు మరి.ఎందుకంటే రెండు కీలకమైన శాఖలు తన గుప్పెట్లో ఉన్నాయంటూ తక్కువ కౌలుకు భూములు సాగు పేరుతో తీసుకోవడం, వాటిలో ఉన్న ఎర్రమట్టిని తనకు అనుకూలమైన వారికి ఎర్రమట్టి సరఫరాగా విక్రయించడానికి వాడుకోవడం మండలంలో పరిపాటిగా మారింది. మండలంలో దాదాపుగా 2000 నర్సరీలు ఏర్పాటు చేశారు. వీటిని పెంచడానికి తప్పనిసరిగ్గా నాణ్యమైన ఎర్రమట్టి కావాలి. దీనిని పట్టపగలే త్రవ్వుకోవడానికి కొందరు యువకులు ముఠాలుగా చేరి తనకేమీ అడ్డులేదు, ఎవరైనా వస్తే అంతాభాద్యత నాదే అంటూ కొందరి నర్సరీ యజమానుల నుండి దర్జాగా వసూళ్ళకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఐతే వీటి వెనుక అసలు పుష్ప ఎవరంటే , తెలరచాటున ఉండి గల్లీ నుండి డిల్లీ వరకు అందరుతెలుసు, ఎవరైనా ఏమైనా అంటే నా దగ్గరకు తీసుకురమ్మంటూ ప్రగల్బాలు పలుకుతూ పబ్బం గడుపుకుంటూ జెసిబీలను మట్టి త్రవ్వకాలకు పంపుతున్నట్లు మండలంలో చర్చలు జరుగుతున్నాయి. మట్టి కేవలం నర్సరీలకే కాదు సుమీ.. ఇళ్ళలో మేరువలు చేసేందుకు, రోడ్లకు, పునాదులకు ఉపయోగిస్తూ అక్రమంగా త్రవ్వకాలకు శ్రీకారం చుడుతున్నారు. ఐనా గానీ పట్టించుకోవాల్సిన మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కుల వ్యాపారాలు మూడు జెసిబీలు - ఆరు ట్రక్కులు గా సాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కథనాలు ఎన్ని ప్రచురించినా , కదానాయకుడిని ఏమీ చేయలేరు.. ఎందుకంటే ,, 'మట్టి పుష్ప ' కథా అని పెదవి చాటేస్తున్నారు. అధికారులు ఏమాత్రం అధుపులోకి తెస్తారో వేచి చూడాలి మరి.




# మూలమలుపులతో ప్రమాదాలు

దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
దుగ్గొండి మండలంలోని పలు ప్రాంతాలలో మూల మలుపులు ఉండి నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో పలువురు ప్రయాణికులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా గిర్నిబావి సెంటర్ నర్సంపేట, వరంగల్, పట్టణాల ప్రధాన రహదారి ఉండటంతో ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. గిర్నిబావి నుంచి నర్సంపేటకు వచ్చే ప్రధాన రహదారి గ్రామ సమీపంలో మూల మలుపు ఉండటం వల్ల యేడాదిలో వదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ మూల మలుపులలో లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందారు. నాలుగు సంవత్సరాల క్రితం మందపల్లి గ్రామానికి చెందిన కోల సురేష్ ఎడ్లబండిపై వస్తుండగా వెనుక వైపు నుంచి ఆర్టీసి బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇటీవల ఓ వ్యక్తి అక్కడే ఉన్న కల్వార్టుకు ఢీకొని మృతిచెందారు. రెండు రోజుల క్రితం ఓ టూవిలర్‌పై వెళుతూ అదుపు తప్పి పడటంతో కాలు విరిగింది. ఇదే ప్రాంతంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అదుపు తప్పి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. నర్సంపేట మండలం కమ్మలపల్లి గ్రామానికి చెందిన పాడుపు సంఘం గణకుడు ఇదే ప్రాంతంలో అదుపు తప్పి పడి ప్రాణాలు కోల్పోయాడు. గిర్నిబావి నుంచి దుగ్గొండి వరకు ఆరు చోట్ల మూలమలుపులు ఉండటంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. గిర్నిబావి నుంచి దుగ్గొండికి పోవుమండగా తొగర్రాయి క్రాస్ రోడ్డు వద్ద అనేక ప్రమాదాలు సంభవించాయి. ఇటీవల కాలంలో ఇద్దరు వ్యక్తులు టూవిలర్‌పై నాచినపల్లి పోయి వస్తుండగా మొరం కుప్పను ఢీకొని పడటంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఇదే చోట మరెంతో మంది ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా వెంకటాపురం నుంచి దుగ్గొండికి పోతుండగా గ్రామం మధ్యలో ఉన్న మూల మలుపులు అతి ప్రమాదకరంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దుగ్గొండి నుంచి లక్ష్మీపురం వరకు గల రహదారిపై మూడు చోట్ల మూల మలుపులు ఉన్నాయి. దుగ్గొండి నుంచి నల్లబెల్లి ప్రధాన రహదారికి పొడవునా మూడు చోట్ల మూల మలుపులు ఉండటంతో ఈ రూట్లో సైతం ప్రమాదాలు సంభవించాయి. మూలమలుపుల వద్ద ఆర్అండ్‌బి అధికారులు కానీ, ఆర్టీసి అధికారులు కానీ ఎలాంటి సూచిక బోర్డులు పెట్టకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద ప్రమాదాల సూచికలతో ఏర్పాటు చేసి బోర్డులు పెట్టి ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆందోళనలో ప్రయాణికులు



## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని విజయం వైపు అడుగులు వేయాలి

- మానసిక వైద్య నిపుణులు డా.అశోక్



చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త
ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని దానిని సాధించుకునేందుకు ఎంత కష్టమైన విజయం సాధించేదాక పయణించాలని జాతీయ అవార్డు గ్రహీత మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్ అన్నారు. చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో ఆదివారం ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మానసిక వైద్యులు పలు అంశాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కలలు కని వాటిని సాకారం చేసుకునేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు. పాఠశాల, కళాశాల స్థాయి నుండే విద్యార్థులు తమ భవిష్యత్ నిర్మాణాన్ని వెనుకోవాలన్నారు. ముఖ్యంగా నెగిటివ్ దృక్పథకాన్ని పక్కనపెట్టి అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎంత కష్టమైన ఇష్టంతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలు, టీవీలు సెల్‌ఫోన్ల వంటి వాటికి అలవాటు పడ్డారన్నారు. అలాంటి వాటిని దూరం చేస్తేనే భంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. అంతేగాక విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ముందు ముందు విద్యార్థుల కోసం తాను మరిన్ని సలహాలు సూచనలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు శుభ, యోగా గురువు ములుక ఐలయ్య, కందమల్ల అనిల్, ఉపాధ్యాయులు నాగరాణి, సుమలత, రాజ్యలక్ష్మి, ఆశా కుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## కాల్వను తవ్వారు... పనులు ఆపారు..!

### ప్రయాణికుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు



ప్రభాతవార్త-చెన్నారావుపేట:
రహదారి చెంతనే తీసిన కాల్వ అసంపూర్తిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గ్రామ చెంతనే గత నెల రోజుల క్రితం యంత్రాల సహాయంతో కాల్వ తవ్వారంటున్నారు. గ్రామం లోకి కేబుల్ వైర్లు కాని, ఇతర పైపులైన్ల కోసం తీసిన కాల్వ అలానే ఉండిపోయిందంటున్నారు. కాల్వలను తీయగానే పనులు పూర్తి చేసి పూడ్చాల్సి ఉండగా నిర్వాహకులు వదిలేసి కనిపించకుండా పోయారంటున్నారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీప గిరిజన తండాలతో పాటు గ్రామస్తులు, నిత్యం ఈ దారి గుండానే మండల కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. అసలే ఇరుకు రహదారి ఆపై తీసిన కాల్వ మట్టంతా రోడ్డుపైనే పోశారంటున్నారు. దీంతో మూల మలుపు వద్ద మట్టి ప్రమాదకరంగా మారిందంటున్నారు. అత్యవసర సమయాల్లో వెళ్లాలంటే ఈ మట్టితో ప్రమాదం జరిగే పరిస్థితి ఉందంటున్నారు. కాల్వను తీసిన నిర్వాహకులు ఇలానే వదిలేస్తారా అంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరిని అడగాలో.. లేదో తెలియని పరిస్థితి నెలకొందని అంటున్నారు. కాల్వ మూలంగా ప్రమాదం జరుగక ముందే మేల్కొని త్వరగా పనులు పూర్తి చేసి కాల్వను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలి

-పంచాయతీ అధికారి కూచన ప్రకాష్



నల్లబెల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
అకాల వర్షాలు వస్తున్న తరుణంలో రైతు సోదరులు ధాన్యాన్ని బస్తాల్లో నింపుకొని వాటిపై తడవకుండా జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ అన్నదాతలను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులు జాతీయ రహదారులపై ధాన్యాన్ని ఆరబోసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా పోయకుండని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకయ్యే ప్రమాదం ఉన్నందున రోడ్లపై ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఇలా నష్టపోయిన రైతుకు మిషన్‌భగీరథ శాఖ నుండి ఎలాంటి నష్టపరిహారం రాదని ఆయన సూచించారు. ఆరుకాలం కష్టపడి పంటపై నమ్మకం పెట్టుకున్న అన్నదాతలు ఇలా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ధాన్యాన్ని వేరేచోటికి మళ్లించాలని ఆయన కోరారు. రహదారులపై ఆరబోసిన ధాన్యంపై రాత్రి వేళ నల్ల తార్పలిన్ కప్పడం వల్ల రహదారిపై వెళ్లే వాహనదారులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని కుప్పగా చేసి బస్తాలలో నింపుకొని ధాన్యం తడవ కుండా పూర్తిగా కప్పి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇలా చేయడం వల్ల అన్నదాతలకు ఎలాంటి నష్టం వాటిల్లకూడదని ఈ సూచనలు తప్పకుండా పాటించాలని ఆయన మండల రైతులను కోరారు.

## చాత్తాత శ్రీవైష్ణవ సర్వసభ్య సమావేశం



నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త
పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు దాస్యం రంగనాథ్‌స్వామి ఏర్పాటు చేసిన చాత్తాత శ్రీవైష్ణవ నర్సంపేట డివిజన్ స్థాయి సర్వ సభ్య కులస్తుల సమావేశం ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా శ్రీరామానుజం జగదీశ్వర్ మాట్లాడుతూ మన బంధువులకు ప్రభుత్వం నుండి కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అర్చకులకు ఆలయ పూజారులుగా ప్రాధ్యాతన కల్పించాలని, ఇండ్ల నిర్మాణ ఆర్థిక సహకారం కోసం ప్రభుత్వంపై పోరాడాలన్నారు. జిల్లా అధ్యక్షులు దాస్యం రంగనాథస్వామి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో కులస్తులకు శ్రీరామానుజ ట్రస్ట్ నుండి దాతల నుండి వర్ధన్నపేట నర్సంపేట, పరకాల, వరంగల్ జిల్లాలో బంధువులకు నిత్యావసర సరుకుల పంపిణీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతోష్, రూపవతి, ఊర్మిల, దేవి, ఎస్సీ శ్రీనివాస్,స్వామి, జ్యోతి, తిరుణహరి, లలిత, వకులాదేవి, తిరుక్కొవళ్లురి శేషగిరిస్వామి, అంజలి దేవి, పరుశంకం శ్రీనివాస్, ప్రభాకర్, పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది




దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని క్రీడలతో గ్రామీణ ప్రాంత యువతీ యువకులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాచినపల్లి గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను కబడ్డీ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజీజ్‌ఖాన్, దుగ్గొండి తహసీల్దార్ సంపత్‌కుమార్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కబడ్డీ ఆటలను అనగారకుండా చూసుకోవాలన్నారు. ఆటలతో భవిష్యత్‌లో మంచి మార్గాలు చూపిస్తుందన్నారు. క్రీడాకారులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఆటలతో స్నేహ భావం పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఎంపిటిసి నగరబోయిన మధన్‌మోహన్, సీఐ శ్యామ్‌సుందర్, ఆకుల సారంగపాణి, అబ్దుల్లాఖాన్, కక్కెర్ల మల్లికార్జున్, ముత్యాల కుమారస్వామి, యాదగిరి, రైతు మండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, టిఆర్ఎస్ సెల్ అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, అంద్రు రత్నాకర్‌రెడ్డి, జన్ను రంగారెడ్డి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని యూఎస్ ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు రాజేష్ నాయక్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయిస్తు న్నామని గొప్పలు చెప్పుకుంటూ ఎలక్ట్రానిక్ మీడియాలలో మాత్రమే పరిమి తమవుతుందని కానీ విద్యార్థులకు రావలసినటువంటి ఫీజు రియం బర్స్మెంట్ అదే విధంగా స్కాలర్‌షిప్ ఇవ్వకపోవడం వలన విద్యార్థులు చదు వులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులకు ఆయా కళాశాలల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.వెంటనే ప్రభుత్వం స్కాల ర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరం గల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్, శివమణి, రాజు, రవి పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోడెం కృష్ణ ప్రసాద్

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పోడెం కృష్ణ ప్రసాద్ ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేటలో జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా కృష్ణ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆ సంఘం జనరల్ సెక్రటరీగా రాములు, గౌరవ అధ్యక్షులుగా డీవి. రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బయ్యన్న లు ఎన్నికైయ్యారు. 1983లో వరంగల్ జిల్లాలో ఏర్పడిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అణతి కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తి చెంది గిరిజన సంక్షేమ సంఘంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గిరిజన శాఖలో తనదైన ముద్ర వేసుకున్న ఏకైక సంఘం గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం. ఈ సంఘం ఆధ్వర్యంలో జీవీకే పాఠశాలలను జీపీఎస్ గా మార్చడం జరిగింది. అన్ ట్రైనిడ్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించడం, పీజీ హెచ్‌ఎం స్పోర్ట్ మంజూరు, గిరిజన సంక్షేమ శాఖలో ఉధ్యమాలు చే పట్టి 45 జీవోతో సర్వీస్ రూల్స్‌ను సాధించడం జరిగింది. అలాగే పధోన్నతులు, బధిలీలు, అనేక అంశాలపై పోరాడటం జరిగింది. పదోన్నతుల సాధన కోసం జీవో 317 రద్దు చేయాలని పిలుపు నివ్వడం మరో ప్రత్యేకం. పోడెం కృష్ణ ప్రసాద్ రెండు పర్యాయాలుగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై అనేక సమస్యలను సాధించేం దుకు ఉధ్యమాలు నిర్వహించారు. ఆయన ఉధ్యమ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని యావత్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు తిరిగి ఈయననే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం అభినందనీయం






# జెడ్పి చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీటీసీలు

## స్పందించిన జెడ్పి చైర్మన్ సీసీ రోడ్లు మంజూరు

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

ఏటూర్ నాగారం మండలంలోని ఎంపిటీసీలు సీసీ రోడ్లు మంజూరు



చేయాలని కోరుతూ ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జెడ్పి చైర్మన్ ఎంపిటీసీల పరిధిలోని ఒకొక్క ఎంపిటీసీకి రూ. 10 లక్షలు చొప్పునసీసీ రోడ్ల మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే ఎంపిటీసీలు పనలు చేపట్టనున్నట్లు ఎంపిటీసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం ఎంపిటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, ఏటూర్‌నాగారం ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, పర్వతాల భరత్, ఎంపీపి అంతటి విజయ నాగరాజు, చల్పాక ఎంపిటీసీ కోట నర్సింహులు, రొయ్యూరు ఎంపిటీసీ జాడి లక్ష్మీనారాయణ, మల్లేల ఎంపి టీసీ ధనలక్ష్మి మూర్తి, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అండతోనే ముందుకు సాగుతా.....

## - యంయల్ఏ మెచ్చా

*దమ్మపేట రూరల్ ,డిశంబర్11 ప్రభాతవార్త :*

' ప్రజలే నాకు అండ,ప్రజల అండదండలతోనే ముందుకు సాగుతా ' నంటూ అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కొద్దిసేపు ప్రభాతవార్తతో మాట్లాడారు. యంయల్ఏ గా ఫలితాలు ప్రకటించి నేటికి నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదివారం ఓ ప్రైవేట్ వేడుకలో హాజరైన మెచ్చాతో ప్రభాతవార్త ముచ్చటించగా పలు అంశాలను పంచుకున్నారు. ఖచ్చితంగా ఇదే డిశంబర్ 11, 2018న ఎన్నికల ఫలితాలు ప్రకటించి 13,117 ఓట్లతో అశ్వారావుపేట నియోజక వర్గ ప్రజలు నన్ను తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకొన్నారని అన్నారు. ఆనాటి రోజు తలచుకున్నప్పుడు కళ్ళు చెమర్చుకొంటానని, అప్పటి నుండి నేటి వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ ,ప్రజా సంక్షేమ పధకాలను అందించడంలో నావంతు బాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉందన్నారు.రాబోయు కాలంలో కూడా ప్రజల అండతో మరికొన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతానని, ఎప్పటి వలే అందరూ ఆశీర్వదించాలని కోరారు. నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో స్థానిక గాయిత్రీ ఆశ్రమంలో మెచ్చా నాగేశ్వరరావు పేరుతో ప్రత్యేక పూజలు చేశారు. మండల అభిమానులు బాలాజీ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పదవులతో పెరిగిన జోష్

## మండల అధ్యక్షులు మొగళ్ళపు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీలో పదవులతో కొత్త కళ వచ్చిందని, జోష్ పెరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలువురు కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం పదవులను కట్టబెట్టిందని అన్నారు. ఇందులో కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరావుకు పదవులు లభించా యన్నారు. సత్తుపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంభాని చంద్రశేఖర్‌కు అక్కడ విద్యార్థి ఉద్యమ నాయకులు కోటూరి మానవతారాయ్‌కు టిపిసిసిలో చోటు లభించిందన్నారు. భద్రాచలం నుండి ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఎగ్గిక్యూటివ్ కమిటీలో చోటు దక్కిందన్నారు. అదే సందర్భంగ భద్రాద్రి జిల్లాకు ఆయన మరోమారు అధ్యక్షులయ్యారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుండి ఇటీవల తెరాస నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు సరైన ప్రాతినిధ్యం లభించిందని ఆయన టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్, సత్యవరపు తిరుమల బాలయ్య, మాజీ జెడ్పీటిసి అంకత మల్లిఖార్జునరావు, సుంకవల్లి వీరభద్రరావు, బూసి పాండురంగ, జల్లిపల్లి దేవరాజ్, బండారు మహేష్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పిసిసి జనరల్ సెక్రటరీగా తాటి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటే శ్వర్లును కాంగ్రెస్ అధిష్ఠానం పిసిసి జనరల్ సెక్రటరీగా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు తాటి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పిసిసి జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి ఆయన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్యఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తాటికి పిసిసి జనరల్ సెక్రటరీగా పదవి రావడం పట్ల అశ్వారావుపేట మం డల కాం గ్రెస్ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకే శవరావు, సుంకవల్లి వీర భద్రం, అంకత మల్లిఖా ర్జున రావు, జల్లిప ల్లి దేవరాజ్, పొట్టా రాజులు తదితరులు తాటిని కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.





# ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీ ఎన్నిక

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. పట్టణంలో జరిగిన ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్, ఉమ్మడి జిల్లా చిన్ని ఎంఎస్ చిన్ని హాజరు కాగా వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా తెల్లమేకల కృష్ణారావు, కార్యదర్శిగా ఎస్‌కె వలీ, జాయింట్ సెక్రటరీగా వేల్పుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కందుకూరి శ్రీను, కూరపాటి వెంకటేశ్వరావు, తాతారావు, కోశాధికారిగా ఎస్ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఊడ ప్రసాద్, పి ప్రసాద్, గోవిందరాజు, రాము, ఎ శ్రీను, మోహన్ కృష్ణ, జె బాబూరావు, ప్రచార కార్యదర్శిగా పూనెం పుల్లారావు, ప్రేమ్, భగవాన్, పి సుధాకర్, ఎస్‌కె సిలార్, నాగేంద్రలను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షున్ని, మండల అధ్యక్షున్ని శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శంకరావు, సతీష్, వెంకటేశ్వరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# వివాహానికి హాజరైన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం వరుసగా పలు వివాహాలకు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఇమ్మడి వెంనుకట రమణ నంచారి మదూర్ కూతురు వివాహానికి, ఆకుతోట కన్వేన్షన్ సెంటర్లో హాజరై వదూవ రులకు పెళ్లి శుభాకాంక్షలు తెలిపి



ఆశీర్వదించారు. అనంతరం గోల్డెన్ గార్డెన్‌లో అన్నమనేని వారి వివాహానికి హాజరై వదూవరులు సనీష- సందీప్‌ల వివాహానికి, సీనియర్ జర్నలిస్ట్ కొల్ల కృష్ణకుమార్ రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతనవ వధూవరులను భావనరెడ్డి- వివేక ్రెడ్డిలను ఆశీర్వదించి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. 14న భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు పులూరు అశోక్‌కుమార్ కూతురు వివాహం ఉండడంతో వారి గృహానికి వెళ్లి వదు వును ఆశీర్వదించారు. ఆయన వెంట వారి సతీ మణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాద యాకర్‌రావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావులు ఉన్నారు.

## పత్తిని ధ్వంసం చేస్తూ మట్టిరోడ్డు వేస్తున్నారు



**ఎల్కతుర్థి ప్రబాతవార్త డిసెంబర్ 11:** ఎల్కతుర్తి మండలంలోని ఇంద్ర నగర్ గ్రామం నుండి చింతల పల్లి మడిపల్లి వరకు రోడ్డు వేయడానికి పత్తి చేనును ద్వంశం చేయడం సరైన పద్ధతి కాదని బొంకూరి వంశీ అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిదులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు అదికార పార్టీ నాయకులకు ఇరు వర్గాల గ్రామ సర్పంచులు అప్ప జెప్పడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పత్తి చేలు నాశనం అవుతున్నాయని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా నియమాల ప్రకారం తీయాల్సిన మట్టిని రెండితలు తీస్తూ రోడ్డుపై పోస్తున్నారని అన్నారు. రాత్రికి రాత్రే గ్రామ రైతు బోంకురి కొమురయ్య చేనును జేసీబీలతో తోడారని సుమారు ఐదు క్వింటాల్ల పత్తి నష్టం వాటిల్లిందని సంబందత సర్పంచులను అదిగినీ స్పందన లేదని వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** విద్యారంగంలో నాణ్యమైన, ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించే లక్ష్యంతో పనిచేస్తున్న ఎమ్మార్ పబ్లికేషన్ అండ్ టాపర్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ వారి 2023 క్యాలెండర్‌ను హన్మకొండలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్లు మచ్చ రాజు, డైరెక్టర్ వర్ధన్నపేట మార్కెట్ మాజీ చైర్మన్ మచ్చ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పీఏసిఎస్ చైర్మన్

**నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త** పట్టణ వాస్తవ్యులు చల్లా జగన్మో హన్‌రెడ్డి, కుమార్తె శ్రీజారెడ్డి తరుణ ్రెడ్డిల వివాహానికి పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, చల్లా పాపిరెడ్డి, పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు.



# కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల్ని రెగ్యూలరైజ్ చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల్ని రెగ్యూలరైజ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు తెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 21, 22, 23వ తేదిలలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగబోతున్నాయని అందుకు సంబందించిన పోస్టర్లను ఆదివారం హన్మకొండలో సుందరయ్య భవన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక వర్గం ఎదుర్కొటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాల్ని రూపొందించడం కోసం రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో కార్మికుల హక్కులను హరిస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ దేశ సంపదను కార్పిరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా యాజమన్యాలకు అనుకూలంగా




మార్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. డిసెంబఋన 23 తేదిన వేలాది మంది కార్మికులతో కార్మిక మహాప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని దానిని జయప్రదం చేయాలని రాగుల రమేష్, జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు మెట్టు రవి, బొల్లారపు సంపత్, బరుపట్ల మహేష్, యాస బాబు, రాజులు పాల్గొన్నారు.




## ఆపత్కాలంలో సీఎంఆర్ఎఫ్ అండ

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే చల్లా



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఆపత్కాలంలో సీఎంఆర్ఎస్ బాదితులకు అండగా నిలుస్తుందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలంతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధిలోని 35 మంది లబ్దిదారులకు 1122000 రూపాయల విలువచేసే సీఎం సహాయనిధి చెక్కులు హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవన్నారు. సీఎంఆర్ఎఫ్ ఎంతో మంది పేదలకు ఆర్థిక చూయూత లభిస్తుందన్నారు. నిరుపేదలకు భరోసానిస్తూ దవాఖానల్లో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యాదునిక వసతులతో దవాఖనలను నెలకొల్పి, గ్రామీణ ప్రాంతల ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయలు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. సెంగెం మండలానికి 744500, జీడబ్ల్యూఎంసీ 3,77500 అందించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పది జిల్లాలు సైకిల్ యాత్ర చేశాం



**ఎల్కతుర్థి ప్రబాతవార్త డిసెంబర్ 11:** తెలంగాణ కోసం పది జిల్లాలు సైకిల్ యాత్ర చేశామని మండలంలో తెలంగాణ ఉద్యమ కారులు పట్టించుకునే వారు లేరని అన్నారు, ఆదివారం ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ అదినేత పిలుపు మేరకు పది జిల్లాలు సైకిల్ యాత్ర చేశామని స్వరాష్ట్రంలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2008లో ఆలే నరేంద్ర, కేప్టెనన లక్ష్మీకారంత రావు, రేగుల పాటి పాపారావు మేము మొదలు పెట్టిన సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు తెలంగాణ కోసం పోరాటాలు చేస్తే నేడు స్వరాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురౌతున్నారని అన్నారు. ఈ ఉద్యమంలో కోందరు మరణించినా కొంత మంది దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, నేటి బంగారు తెలంగాణ ఎవరి కోసమో అర్థం కావడం లేదని అన్ని వర్గాలమైన మాకు ఉపాది లేక ఆగం అవుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కాబోయిన కొంరయ్య, బత్తిని సారయ్య, కర్రె మొండయ్య, బోయిన పెల్లి లింగారావు, ఉట్కూరి రమేశ్, శ్రీపతి చంద్రయ్య, మామునూరి కొంరయ్య, గిరి గిరి మోగిళి, ఏల్తూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి



## అఖిల పక్ష ప్రతినిదలు డామాండ్

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 11:** దేశవ్యావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బి.అర్ అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి విధ్యార్థులకు బోదించాలని అఖిల పక్ష ప్రతినిదలు డిమాండ్ చేవారు. ఖిలా వరంగల్ మండలంలో సాహిత్య విజ్ఞాన ప్రతిభ ప్రధాన కార్యదర్శి ఎర్ర విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా 43,44 డివిజన్ కార్పొరేటర్లు ఈదురు ఈరుణ విక్టర్, జలగం అనిత రంజిత్‌లు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముసుగుతో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలను వెంటనే ఆవిష్కరించాలనని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ స్థలం కెటాయించి అంబేడ్కర్ భవనం నిర్మించాలని, ఆయన పేరుతో గ్రంథాలయం ఏఆర్పాటు చేయాలని అన్నారు. భారత కరెన్సీపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలని, ఓ ప్రైవేట్ బిడి కట్టపై బుద్దిని బొమ్మను చిత్రీకరించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఈ సమావేశంలో మిద్దపాక ఎల్లయ్య, యాడల రవిందర్, సింగాంపు రాజు, గద్దల కుమారస్వామి, కృష్ణ, మన్నే బాబురావు, జయపాల్ రెడ్డి, అక్కపల్లి స్పందన్, బన్న ప్రభాకర్, గద్దల డానియేల్, మైదం జనార్ధన్, కావటి సారయ్య, సౌరవన సంపత్, కోమ్ముల శ్యాంసన్, నల్ల తీగల కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## పదవులు కాదు ప్రజలే ముఖ్యం

### -టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా

### -మాజీ మంత్రి కొండా సురేఖ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల ప్రకటించిన పీసీసీ కమిటీపై అసతృప్తితో కొండా సురేఖ టీపీసిసి ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా చేశారు. పొలిటికల్ ఎఫ్ఫైర్స్ కమిటీలో తన పేరు లేకపోవడం, అలాగే వరంగల్ జిల్లాలో ఏ ఒక్క నాయకునికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం అంతేకాకుండా కాంగ్రెస్‌నే నమ్ముకుని ఉన్న నాయకులకు పదవులు కూడా దక్కడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పీసీసీ కమిటీలో తన పేరు లేకపోవడం అవమానించడమేనని కొండా సురేఖ అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సేవకే అంకితమైన మాకు పదవులు ముఖ్యం కాదు ఆత్మాభిమానమే ముఖ్యమని, అందుకనే నా పదవీకి రాజీనామా చేస్తూ నేను నా భర్త పరకాల, వరంగల్ ఈస్ట్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూపార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ సామాన్య కార్యకర్తగానే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతామని ఓ ప్రకటనలో తెలుపుతూ ఈ సందర్భంగా టీపీసీ అధ్యక్షడు రేవంత్ రెడ్డి ఇంటికి మాజీ మంత్రి కొండా సురేఖ వెళ్లి రాజీనామా ప్రతాన్ని సమర్పించడం జరిగింది.

## నేడు కొత్తకొండ జాతర దుకాణాల వేలం

**భీమదేవర పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 11:**

భీమదేవర పల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర దేవస్థానం జాతర దుకాణాల వేలం నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి, గుమ్మడి కాయలు, కోర మీసాలు, పుట్నాలు పేలాలు అమ్ముకునే హక్కు బహిరంగ వేలం దేవస్థాన కార్యాలయం ఆవరణలో జరుగుతాయని ఆసక్తా కలిగిన వారు దేవస్థాన కార్యాలయంలో పాల్గోనాలని తెలిపారు.

## వైభవోపేతంగా సామూహిక శ్రీ అణఘాష్టమి వ్రతం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరం 27 డివిజన్‌లోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తుల ఆలయం వద్ద సామూహిక అణఘాష్టమి వ్రత కార్యక్రమాలు ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు నిర్వహించండం జరిగింది. ఈ కార్యక్రమానికి మహానగరం నుంచి దాదాపు 500 వందల జంటలతో పాటు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి సామూహిక అణఘాష్టమి వ్రత కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శ్రీ దత్త ప్రచారకుడు కే.రాజేంద్రప్రసాద్‌తో పాటు శ్రీ గోవిందరాజుస్వామి ఆలయ పూజారులు వరయోగుల కాంబికుమార్, జగన్నాథం, వేణుస్వామి చింతల సంతోష్ ప్రసాద్ మురళిలతోపాటు స్థానిక కార్పోటర్ చింతాకుల, అనిల్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లా రాజు, చెమ్మాల సాగర్, సంగినేని దేవేందర్, చెమ్మాల ఉప్పలయ్య, భూపతి గౌరీశంకర్, రామకృష్ణ, దూడం సుధాకర్, సంగినేని బిక్షపతి, వీరందరి సహకారంతో సుమారు 1000 మందికి మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వ్రత కార్యక్రమానికి విచ్చేసిన ముత్తైదువులకు వరయోగుల కవిత, లత పసుపు కుంకుమలు ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు.

## పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే నరేందర్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ మహోత్సవాలు, గృహప్రవేశాలు, పడిపూజ కార్యక్రమాలతో పాటు పలు పరామర్శలు, గృహప్రవేశాలు, పడిపూజ కార్యక్రమాలతో పాటు పలు పరామర్శలు, వరంగల్ తూర్పులోని పలు డివిజన్లలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు ఈ సందర్భంగా అందుల శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవం, అలాగే 18వ సంవత్సరం నారికేళ మహా అయ్యప్ప పడిపూజలో పాల్గొని అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహమహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. అలాగే మూడవ డివిజన్ కార్పోరేటర్ జన్ను శిభారాణి తండ్రి పోలేపాక సంజీవ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పోరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకార్, పోశాల పద్మ స్వామి గౌడ్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ సురేష్, వస్కుల బాబు, బీఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్, జన్ను అనిల్, వేముల నాగరాజు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకన్న మాదగ

**ఎల్కతుర్థి ప్రబాతవార్త డిసెంబర్ 11:**



ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాతూరి వెంకన్న మాదగను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు మేడి ఎంకన్న మాదిగ నియామక పత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా ఎంకన్న మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ కు రాష్ట్ర జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భాద్యతతో మరింత గౌరవం పెరిగిందని నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మార్పీఎస్ అభివృద్ధికోసం కృషి చేస్తానని వారి అడుగు జాడల్లో నడుస్తానని అన్నారు. పాతికేల్లలో ఉద్యమంలో నాయకులు అప్పజెప్పిన పనులను నెరవేర్చానని ఎబిసిడిల వర్గీకరన కోసం పాదయాత్రలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. పలు అంశాలపై నిరాహార ధీక్షలు చేయడం జరిగిందని అనేక ఉద్యమాల్లో అంకిత భావంతో పని చేయడం జరిగిందని ఈ సంధక్భంగా తెలిపారు.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

### -ఉద్యమ నాయకురాలు రహీమునీస్సా బేగం



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదాన్‌లోని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో ఆదివారం జిల్లా చీఫ్ రహీమున్నీస్సా బేగం ఉర్దూ జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులతో పాటు జర్నలిస్టులు కూడా ముఖ్యపాత్ర పోషించారని దాడుల సమయంలో జర్నలిస్టులకు కూడా ఎన్నో గాయాలైనప్పటికీ ఉద్యమ స్ఫూర్తితో వారి వారి సంస్థల యాజమాన్యాలు ఇబ్బందులు పెట్టినప్పటికీ వీటిని అన్నింటిని ఎదుర్కొని ఉద్యమానికి అండగా నిలిచారని కొనియాడారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## యాదవుల హక్కులు పరిష్కరించాలి..

*జనగామ రూరల్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి చేపట్టిన మహాపాదయాత్ర



ఆదివారం జనగామ జిల్లాకు చేరుకుంది. ఈసందర్భంగా జనగామ మండలం యశ్వంతాపూర్ లోని ఎల్లమ్మ గుడినుంచి పెంబర్తివరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నాయకుడు రాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20శాతం ఉన్న యాదవులకు కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని, ఎస్ఎన్‌టి రిజర్వేషన్లు పునరుద్దరించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించని యెడల పెద్దఎత్తున అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్,రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వేణు యాదవ్, జనగామ జిల్లా అధనయక్షుడు తాటికొండ వెంకటేశ్ యాదవ్ తదితరుల పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇందిర

*రఘునాథపల్లి, డిసెంబరు11 ప్రభాతవార్త :*

మడికొండ రెడ్డి సంక్షేమసంఘం కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం



రఘునాథపల్లి మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆలూరి రవీందర్‌రెడ్డి ద్వితీయ పుత్రుడు శివతేజరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, రఘునాథపల్లి మండల ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, చిల్పూరు మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, ఎంపీటీసీలు రచ్చ సోమనాథం, అల్లిబిల్లికృష్ణ, సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, గుగులోతు కొమురెల్లి, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సింగపురం ఇందిరకు కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, ఘన్‌పూర్ మహిళా మండల అధ్యక్షురాలు జ్యోత్స్న, పట్టణ అధ్యక్షుడు గట్టు కోటేశ్వర్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇందిర నియామకానికి సహకరించిన అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా చింత ఎల్లయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్‌పాలనలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, రానున్న రోజులలో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

### - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌నాయకులు ఆమెకు పూలబొకే అందచేసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు లబ్ధి చేకూరిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, 108సేవలు, ఉచిత విదునయత్ అందించిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డివిరుస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి పేరుతో కొన్నివేలకోట్లను తన కుటుంబ ఖజానాలో వేసుకున్నాడని మండిపడ్డారు. కుడిచేత ఉచిత పథకాలను ఇచ్చివిచ్చల విడిగా మద్యంషాపులు నెలకొల్పి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ఎడమచేతితో ప్రజల సొమ్మును లాక్కుంటున్నాడని ఎద్దేవాచేశారు. రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పట్టంకట్టి రెండు ప్రభుత్వాలకు గుణపాఠం నేర్పుతారని అన్నారు. అదేవిధంగా తనపై నమ్మకంతో తనకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియమ్మకు, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌చందర్‌రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, ఘన్‌పూర్,చిల్పూర్ మండల అధ్యక్షులుజూలుకుంట్ల శిరీషరెడ్డి, గడ్డమీది సురేష్, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల నాయకులు కోరుకొప్పుల మహేందర్, సింగపురం వెంకటయ్య, నాగయ్య, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులపై దౌర్జన్యం చేస్తే ఉపేక్షించేది లేదు

*జఫర్‌గడ్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

దళితులపై చేయిచేసుకున్న సరితారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసునమోదు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాటికాయల రాజేందర్ డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బాజకుంట గ్రామంలోని వడకల పరుశరాములు వడకల సైదులు అను వ్యక్తులను దళితబంధుకు ఎంపికచేసిన గ్రామసర్పంచ్ సరితారెడ్డి వారిని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా, డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించగా వారిని అవమానిస్తూ చెప్పుతో దాడి చేయడం అమానవీయచర్య అని, వెంటనే తెరాస ప్రభుత్వం సరితారెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. దేశం ఎంత అభివృద్ధి చెందుతున్నా సమాజంలో దళితుల పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదని, దళితులు ఇప్పటికీ కూడా సమాజంలో సామాజిక దాడులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆత్మగౌరవం కోసం దళితులు అంతా ఏకం అయి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దళితుల అభివృద్ధికొరకు జరిగే దళితబంధు విషయంలో అగ్రకులాల నాయకుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే దళితులను అవమానించి చెప్పుతో కొట్టిన సర్పంచ్ సరితారెడ్డిపై వెంటనే అట్రాసిటి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.



## లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థికి ఆర్థికసాయం

*జనగామ టౌన్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

మా క్లబ్ మెంబర్ లయన్ నాథాని రాధకిషన్ జన్మదినం సందర్భంగా క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ విభాగం సెకండ్ ఇయర్ విద్యార్థి మణిద్వీప్‌కు రూ.5100లను వారి అబ్బాయి చేతుల మీదుగా అందించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య తెలిపారు.. అలాగే జన్మదినం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణజీవన్ బజాజ్, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ శ్రీరాం శ్రీనివాస్, లయన్ కాసాల సంతోష్‌కుమార్, బొంతపల్లి నాగరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నిర్వహించిన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వారిని వార్డుకౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు దంపతులు అభినందించారు.



## కేసీఆర్ కిట్టు అందచేసిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ మండల సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక ప్రశాంత్-అలౌకిక దంపతుల పాపకు ఆదివారం ట్రీట్మెంట్ చేసి కేసీఆర్ కిట్టు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పేరిట 1,116రూపాయలు, అలాగే బాలింతలకు కేసీఆర్ కిట్టు అందచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరబోయిన శ్రీరాములు, నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జి మారేపల్లి ప్రసాద్, మండల నాయకులు జోగు కుమార్, జోగు వసంత, పొన్నంలక్ష్మణ్‌గౌడ్, జోగు రాజు పాల్గొన్నారు.



## పాండుక్రిష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*దేవరుప్పుల, డిసెంబరు11 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన శ్రీసాయిప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుక్రిష్ణ తల్లి తోటకూరి లక్ష్మమ్మ(80) ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింతరవి, గ్రామపార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. .






# ఫేజింగ్‌లో ఉపాధిహమీ కూలీల అకౌంట్లు

-రెండు నెలలుగా అందని కూలీ డబ్బుల బకాయిలు
-పోస్టాఫీస్‌ల చుట్టూ కూలీల ప్రదక్షిణలు
-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం.. కూలీలకు శాపం
-కూలీల డబ్బుల చెల్లింపుపై అనుమనాలు

చిట్యాల, డిసెంబర్ 11, (ప్రభాతవార్త

నిరుపేద కూలీలందరికీ ఉపాధి హమీ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు భారతీయ కార్మికచట్టం 2005సెప్టెంబరన 7న ప్రారంభించారు. ప్రతివారం కూలీ చేసిన వారికి రూ.289తగ్గకుండా డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని చట్టంలో పొందుపరిచారు. అయితే ఇందుకు భిన్నంగా కూలీల అకౌంట్లను ఫ్రీజింగ్‌లో పెట్టి రెండు నెలలుగా డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు పూట గడువక అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. నిత్యం పోస్టీఫీస్‌ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న ఇలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతీయ కార్మిక చట్టం ప్రకారం నైపుణ్యతలేని ప్రతి కూలీకి 'పనిచేసే-హక్కుకు హమీ' నినాదంతో 100రోజుల పాటు పని కల్పించాలని స్పష్టంగా పొందుపరిచారు. అయితే కేంద్ర రాష్ట్రాలు కూలీల వ్యవహరాన్ని సొంత రాజకీయ కోణంతో చూడడం వల్ల ఉపాధిహమీ కూలీలకు సకాలంలో డబ్బులు అందడం లేదని రాజకీయ పరిశీలకులు, అధికారులు విశ్లేషిస్తున్నారు. మండలంలో 7423జాబ్‌కార్డులు ఉండగా 3.36లక్షల పని దినాలను కల్పించినట్లు అదికారులు చెప్పారు. అక్టోబర్ రెండో వారం నుండి కూలీలకు చెల్లించాల్సిన రూ.28.31లక్షల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. కొత్త సాఫ్‌టవేర్ వచ్చిన నాటి నుండి ఇలాంటి అభివృద్ధి పనులు మంజూరు కావడం లేదని తెలిపారు. ఈసమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించి కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని కోరుతున్నారు. ఈవిషయమై సంబంధిత అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## సర్పంచ్ కూతురు వివాహనికి హజరైన యంపిడిఓ

కాటారం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని బియల్ఎం గార్డెన్‌లో జరిగిన దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీరయ్య కూతురు వివాహనికి కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు హజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ ఎన్.వెంకన్న, మాజీ ఎంపిపి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని సంఘం జిల్లా కమిటీలో పలిమెల మండల వాసులకు చోటు

పలిమెల, డిసెంబర్ 11, (ప్రభాతవార్త

నేతకాని మహర్ సంఘం జిల్లా కమిటీలో పలిమెల మండల వాసులకు చోటు దక్కినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రకటించిన నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా కమిటీలో పలిమెల మండల వాసులకు అన్ని విభాగాల్లో సముచిత స్థానం లభించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షునిగా కుమ్మరి సమ్మయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా పాగే సంతోష్, భీంసైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షునిగా వేములవాడ రాజబాపు, యువజన విభాగం ఉపాధ్యక్షునిగా కొత్త కుమ్మరి అనిల్, ప్రచార కార్యదర్శిగా జనగామ మధూకర్‌లను నియమించినట్లు ప్రకటించారు. ఎన్నికైన వారిని భీం సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు జవ్వాజి తిరుపతి ఆధ్వర్యంలో సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గోమాసే ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్కూరి రాజమల్లు, జిల్లా అధ్యక్షులు అంతర్గాం రాజమౌళి తదితరులు ఉన్నారు.



## యాగశాల నిర్మాణానికి భూమి పూజ

కాటారం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో యాగశాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా గురుస్వామి స్వంత ఖర్చులతో యాగశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్, ఆలయ కమిటీ ప్రతినిధులు పిచార రామకృష్ణ రావు, పెండ్యాల రంజిత్ కుమార్, జక్కు మొగిలి, జక్కు రాకేష్, గొరోజు రోషయ్య, సంతోష్ పాల్గొన్నారు.

## జవ్వాజి తిరుపతిని సన్మానించిన శ్రీనివాస్ గోమాసే



పలిమెల, డిసెంబర్ 11, (ప్రభాతవార్త

అంతర్జాతీయ ధమ్మదుత్ బ్రాండ్ అంబాసిడర్ అవార్డు గ్రహీత జవ్వాజి తిరుపతిని నేతకాని మహర్ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల జాతీయ కో-ఆర్డినేషన్ ఛైర్మన్ శ్రీనివాస్ గోమాసే ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా జవ్వాజి తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలనాటి జ్ఞాపకాలు... గుర్తుకొస్తున్నాయి...

### ఘనంగా మాంట్‌ఫోర్ట్ పూర్వ విద్యార్థులు సమ్మెళనం

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త :

ఖమ్మం మాంట్‌ఫోర్ట్ పాఠశాల 1981-82 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మెళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూనే,గోవా, కాకినాడలతో పాటు ఇతర సూదూర ప్రాంతాలలో వివిధ హోదాల్లో స్థిరపడిన ఆనాటి తీపి గుర్తులను గురునత చేసుకున్నారు. అదే విధంగా హహోదాలను మరిచి విద్యార్థులుగా మారిపోయి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అప్పటి ప్రిన్సిపాల్, అధ్యాపకులు నేర్పిన క్రమశిక్షణ, సత్ప్రవర్తనలే తాము ప్రస్తుతం వివిధ హోదాల్లో స్థిర పడటానికి కారణమన్నారు. వారి ఋణం తాము ఎన్నటికి తీర్చుకోలేనిదన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఒకరినొకరు సహకరించుకోవాలని తీర్మానించారు. 1981682 10వ తరగతి బ్యాచ్ మాంట్‌పోర్ట్ పాఠశాల విద్యార్థులు గుండాల (ఆర్‌జేసీ) కృష్ణ, భవాని, శ్రీనివాస్, ఉత్తంకుమార్, బాలశౌరి, గుడ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, నట్వర్లాల్, పాల్‌మ్యాథ్యూస్, నాగరాజు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన జెడ్పీటీసీ

చిట్యాల, డిసెంబర్ 11, (ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన ఆకుల రవీందర్, సోమిటి దుర్గమ్మ ఐటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజియం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్నా జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డిలు బాధితులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఉపసర్పంచ్ కన్నెబోయిన అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు సుంకర మహేష్, క్రీడారత్న రబ్బాని, నాయకులు సతీష్ రెడ్డి, ఆకుల సుధాకర్, భిక్షపతి, రాజు, బండి సంపత్, కుమార్ తదితరులు ఉన్నారు.



## ఎస్‌బిఐటీలో ముగిసిన పైతాన్ ప్రాంగణ నియామక శిక్షణ

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త :

ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఈయర్ విద్యార్థులకు పైతాన్ ప్రాంగణ నియామకాలపై గత 5రోజులుగా కళాశాల ప్రాంగణంలో అందిస్తున్న శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ... ఆర్థిక మాంద్యం ప్రభావం చూపి ప్రస్తుత తరుణంలో తమ కళాశాల విద్యార్థులు పలు బహుళజాతి కంపెనీలకు ఎంపిక అవుతూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. వారికి మరిన్ని అవకాశాలు అందడం కోసం ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి మాట్లాడుతూ.... విద్యార్థులు విధిగా కళాశాలలకు హాజరౌతూ యాజమాన్యం అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థుల లక్ష్యం నెరవేరేందుకు ఇటువంటి శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం సృజనాత్మక శిక్షణ అందిస్తున్న శిక్షకుడు శేసైనను కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైతాన్ కార్యక్రమం శిక్షకుడు శేష సైన్, డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ జి సుభాష్‌చందర్, ప్రవీణ్‌కుమార్, హెచ్‌వోడీలు డా॥ చరణ్‌సింగ్, జి రవి, సురేష్, టీపీవోలు, ఎ మల్లికార్జున్, ఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు సత్వర న్యాయం చేస్తాం

**-సింగరేణి డైరెక్టర్‌తో ఎమ్మెల్యే సమీక్ష**



భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
ఓసీపీ భూనిర్వాసితులకు యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పీపీ) పి బలరాం అన్నారు. భూపాలపల్లి ఏరియా పర్యటనకు ఆదివారం వచ్చిన డైరెక్టర్ బలరాం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న క్వార్టర్స్ పురోగతి, కేటికే ఓసీపీ పనులను పరిశీలన చేశారు. అనంతరం కాకతీయ అతిథి గృహంలో సమీక్ష నిర్వహించగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి, ఆకుదారివాడ, జంగేడు, కొండంపల్లి గ్రామాల నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించటంతో పాటు సదుపాయలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ నిర్వాసితుల సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకుపోయి త్వరలో పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమీక్షలో డైరెక్టర్ మాట్లాడుతూ 8 ఇంక్లయిన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న రామప్ప కాలనీలో నిర్మాణంలో గల క్వార్టర్స్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. భూపాలపల్లి ఏరియాలో కంపనీ నిర్దేశించిన లక్ష్యాలను చేదించుటకు తగు ప్రణాళికలను సిద్ధం చేసుకొని ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. ఉత్పత్తి పెంచటానికి ఉద్యోగులంతా సమిష్టి కృషి చేయాలని, ఉత్పత్తి సామార్థ్యంను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం క్వాలిటి కవీంద్ర, డిజిఎం సివిల్ సత్యనారాయణ, ఏరియా సర్వే ఆఫీసర్ రాజగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.




## తోటి కార్మికుల కష్టాల పరిష్కారంలో ముందుండి పోరాడిన వ్యక్తి తిరుపతి

**-సంతాపసభలో ఎంఎల్ఏ, టీబీజీకేఎస్ నాయకులు**



భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియా కార్మిక వర్గంకు వెన్నంటి ఉండి వారి కష్టాల్లో ముందుండి పోరాడి సాధించిన వ్యక్తి కొక్కుల తిరుపతి అని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఇటీవల మృతి చెందిన టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కొక్కులతిరుపతి సంతాపసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వారు ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు భూపాలపల్లి ఏరియాకు చెందిన టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించుకుంటూ బోరున విలపించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో యూనియన్ పటిష్టత కోసం కొక్కుల తిరుపతి ఎనలేని సేవ చేయటం జరిగిందని, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, బడితెల సమ్మయ్య, ఏబూసి ఆగయ్య, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, సదానందం, మెట్టుపల్లి సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, సుదర్శన్‌గౌడ్, శ్రీపతి ప్రభాకర్, రత్నం అవినాష్‌రెడ్డి, ఆయా గనులకు చెందిన ఫిట్ సెక్రటరీలు, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి సభాపతి, ఎంఎల్సీ సిరికొండ మధుసూదనాచారి సంతాప సభకు హాజరై కొక్కుల తిరుపతి చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్మికులకు తిరుపతి చేసిన సేవలను కొనియాడారు.

## నేడు మండలపరిషత్ సమావేశం

భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త
భూపాలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించటం జరుగుతుందని ఎంపిడివో అనిల్‌కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పసిపాప విక్రయంపై ప్రచారం..!

నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త
నెక్కొండ మండలంలోని గిరిజనతండాకు చెందిన ఓ గిరిజన దంపతులకు ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో అమ్మాయి జన్మించడం జరిగింది. ఓ వ్యక్తికి విక్రయించినట్లు కూడా మండలంలో ప్రచారం జరుగుతుంది. నెల రోజుల క్రితం ఆ పసిపాపను అమ్మినట్లు మండలంలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది.

## సీఐటీయు నూతన కమిటీ ఎన్నిక





భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీఐటీయు నూతన కమిటీని జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నారు. పట్టణంలో జరిగిన మహాసభల సందర్భంగా సీఐటీయు జండాను కంపేటి రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిథిగా హాజరు కాగా కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడుగా కంపేటి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నూరి రమేష్ ఎన్నికయ్యారు.

## పిఆర్‌టియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి కార్మిక భవనంలో పిఆర్‌టియు తెలంగాణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, ఎన్నికల అధికారిగా వాంకుడోతు జ్యోతి వ్యవహరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడుగా రావర్ల శ్రీనివాస్, సహ అధ్యక్షులుగా మంద రమేష్, ఉపాధ్యక్షులుగా వేల్పుల సాగర్, మంగళపల్లి చిరంజీవి, బండారి కుమారస్వామి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా యస్ కరుణశ్రీ, ప్రధాన కార్యదర్శిగా పసుల శంకర్, కార్యదర్శులుగా మేకల సంతోష్, కురుసం అశోక్, గంట రామక్రిష్ణ, బి మంజులలు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రమోషన్‌లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలని, 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. బదిలీల ద్వారా ఏర్పడిన ఖాళీలను త్వరితగతిన డీఎస్సీ ప్రకటించి భర్తీ చేయాలని, నిలిచిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులను మంజూరు చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం గురించి ఉపాధ్యాయులపై ఉన్న ఒత్తిడిని తగ్గించాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. నాయకులు దావు రమేష్, రావులకార్ వెంకటేష్, రవి, మంద రమేష్, శంకర్, రఘునందన్, శ్రీపాల్, రావర్తి రాంబాబు, శ్యాం పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

**-ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య**

భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కొనసాగుతున్న మోది ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి రావటం కోసం బడా పెట్టుబడి దారుల సహకారం తీసుకున్నామన్నారు. అందుకు సహకరించిన వారి కోసం దేశంలోని బొగ్గు బ్లాకులను అదాని, అంబానిలకు అప్పనంగా కట్టబెట్టడం కోసం అట్టి బ్లాకులను బహిరంగ వేలంలో విక్రయించుటకు నిర్ణయించిందని ఆరోపించారు. ఈ క్రమంలో సింగరేణికి చెందిన నాలుగు బ్లాకులను బహిరంగ వేలంలో పెట్టడాన్ని నిరసిస్తూ ఇప్పటికే పలుమార్లు పోరాట, నిరసన కార్యక్రమాలు చేపటామన్నారు. గుజరాత్ రాష్ట్రంలోనిభిందనలకు వ్యతిరేకంగా బొగ్గు బ్లాకులను కేటాయంచటం జరిగిందని, చత్తీస్‌గడ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి బీజేపి పాలిత ప్రాంతాల్లో కోలిండియాకు కేటాయించటం పట్ల కేవలం తెలంగాణకు వివక్ష చూపటం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్, బీజేపీ పార్టీ వైరుధ్యాల వలన తెలంగాణకు కొంగు బంగారంగా మారిన సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లే ఎటువంటి చర్యలనైన అడ్డుకుంటామని జోగ బుచ్చయ్య ప్రకటించారు. కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రటరి రఘుపతిరెడ్డి, సదయ్య, అశోక్, బి మధుకర్‌రెడ్డి, రాములు, పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త
గోవింద నామస్మరణల మధ్య ఎంతో శాస్త్రోక్తంగా జరిగిన శ్రీ భూలక్ష్మి సమేత వేయినామాల వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగింది. వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం మళయాళసద్గురు గీతాంజలి పీఠాధిపతి శ్రీ విష్ణు సేవానందస్వామి దివ్య ప్రవచనాల మధ్య కార్యక్రమం గోవింద నామస్మరణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే చోట అయిదు దేవతలను భక్తులు దర్శించుకోవటం చాలా సంతోషకరమన్నారు. దాదాపు మూడు రోజులు పాటు కన్నుల పండువగా జరిగిన ప్రతిష్ట కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను తిలకించటం జరిగిందని కొనియాడారు. భూపాలపల్లి ప్రాంత ప్రజల కోసం మరో వెంకటేశ్వరస్వామి ఆలయంను నిర్మించటం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంను గండ్ర దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అదే విధంగా వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు ప్రజా సేవకుడు కేవిరాంనర్సింహారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కే శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెంచర్లకు రాజకీయ రంగులు

**- అనుమతులు లేకుంటే ముడుపులు ఇస్తే చాలు**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు రాజకీయ నేతల ఒత్తిళ్లు**

**- అధికారుల నిర్లక్ష్యానికి కారణమేమిటో?**

*కురవి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

కొంతమంది మండల కేంద్రంతో పాటు గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి రుసుములు చెల్లించి భూములను రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లుగా చేసి విక్రయాలు జరుపుతున్నారు. అయితే గత కొంతకాలం క్రితం ఓ పార్టీకి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులను వివిధ కారణాల పేర్లు చెప్పి అధిక మొత్తంలో వారి నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఇప్పటికే మండలంలో చర్చించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన మరో ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులతో కలిసి మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తుల నుండి గత కొన్ని రోజుల క్రితం కొంత నగదు ఇవ్వాలని కోరగా అందుకు నిరాకరించడంతో పంట భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మండలంలోని కురవి, కందికొండ, చింతపల్లి, బలపాలతో పాటు మిగతా గ్రామాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల దగ్గర నుండి ఎకరాల కొద్దీ భూములు కొనుగోలు చేసుకొని ఆ భూములలో ప్లాట్లు చేశారు. దీంతో ఆ వ్యాపారస్తులకు కూడా ఆ భూములతో మూడు పువ్వులు ఆరు కాయలులాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల నుండి ఇంత జరుగుతున్నప్పటికీ మొదట్లోనే ఇలాంటి వెంచర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడెందుకు వేసిన వెంచర్లకు అనుమతులు లేవని కొందరు ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది వ్యక్తులకు నగదు రూపంలో ఇచ్చిన ముడుపులు ఇప్పుడు మాకు కూడా ఇవ్వాలని డిమాండు పెరుగుతుండడంతో ఆ పార్టీలో ఉన్న నాయకుల మధ్య ఉన్న బేధాభిప్రాయాలే ఇందుకు కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికి అరికట్టాల్సిన అధికారులే చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




## పేరుకే మినరల్ అంతా కలుషితమే

**- అనుమతి లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్లు**

**- ప్రజల జీవితాలతో చెలగాటం**

**- ధనార్జనయే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ల యజమానులు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

*మరిపెడ, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

ఎవ్వరికేమైనా గాని మనం బాగుంటే చాలు. వ్యాపారం బాగా రాణిస్తే చాలనే ధోరణితో వాటర్ ప్లాంట్ల వ్యాపారులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపే లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ధనార్జనయే ధ్యేయంగా చేసుకొని ప్రజల ఆరోగ్యంతోనే వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైనా మినరల్ వాటర్ ఇప్పుడు పల్లెలతో పాటు గ్రామీణ తండాలను సైతం పాకింది. వాటర్ ప్లాంటు యజమానులకు అధికారుల అండ ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలామణి అవుతున్నారు. వారి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందనడంలో సందేహం లేదు. అధికారులు కాసులకు అలవాటు పడి వాటర్ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. అదే అదునుగా భావించిన ప్లాంటు నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేసి నీటిని శుభ్రపరచడం వడపోతలతో సాంకేతికతలకు తిలోదకాలు ఇస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. డబ్బుకే దాసోహం అవుతున్న ఈ రోజుల్లో పెట్టుబడికి 20 రెట్లు రెట్టింపు వచ్చే వ్యాపారాలకే మొగ్గు చూపుతూ ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్లపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రెండు ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగానికి చేసిందేమి లేదు

**- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్**

*మహబూబాబాద్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

కేంద్రంలోని రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ఆర్ఎస్ఎస్ ఆదేశాలను పాటిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని టీఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారిన ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగం, కార్మిక వర్గానికి ఎలాంటి మేలు చేయలేదని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్‌తో కలిసి జిల్లా అధ్యక్షులు పార్వత కోటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కరోనా కాలంలో అసంఘటిత వలస కార్మికులు సామాన్య, మధ్యతరగతి, పేదలు, కష్టజీవులను ఏమాత్రం ఆదుకోకుండా, వలస కార్మికుల పరిస్థితి కడు దయనీయంగా మారిందని పేర్కొన్నారు. భోజన సౌకర్యాలు లేక వారి ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యాలు కల్పించలేదని, బడా కార్పోరేట్ పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీల పన్ను ఎగవేత చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎండి జబ్బార్, బబ్బూరి వెంకన్న, సయ్యద్ నిజాముద్దీన్, టి. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలి

**- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత**

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

ఆరు నుండి ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను కొనసాగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహిళా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాగా సునీత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిపులను ఎప్పటిలాగానే కొనసాగించాలని కేంద్రప్రభుత్వం 6 నుండి 8వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న కొద్దిపాటి సాయం ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలన నిలిపివేస్తూ కేవలం 9, 10 చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్. నాగరాణి, జిల్లా కార్యదర్శి జె. యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోలం నర్సయ్య, వాసం నాగేశ్వరరావు, కదారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.







## ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి వెళ్లిన అయ్యప్పలు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

గత కొన్ని సంవత్సరాల నుండి కొంతమంది భక్తులు అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు కఠిన నియమాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సుమారు 100 మంది అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలు దేరారు. ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు, ఇరుముడి కట్టి సాగనంపారు. ఇరుముడి కట్టుకున్న వారిలో గురు స్వాములు ఎర్ర రమేష్, మహిపాల్ రెడ్డి, గుండ మధుకర్, చుక్కల మధు, స్వామి, కన్నెస్వామి కుషల్, పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులు

*మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*

భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును ఈ నెల 15న వివిధ పాఠశాలలో మధ్యాహ్నం 1 గంట నుండి నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈనెల 19న మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని టిఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు మచ్చ సోమయ్య, ప్రధాన కార్యదర్శి తాడూరు మాధవాచారి, కోశాధికారి రామసహాయం శ్రీధర్ రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

*గార్ల, డిసెంబర్11 (ప్రభాతవార్త):*

ఆర్థికంగా ఆపదలో ఉన్న కాంగ్రెస్‌పార్టి కుటుంబాలకు పార్టి అన్నివిధాల ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, మనోధైర్యంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ మహిళానాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయితీ సర్పన్ తండా, సీతంపేట గ్రామాలకు చెందిన పార్టి నాయకులు భూక్య వెంకట్రామనాయక్, ఎర్రనాగుల బాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంతనివాసాలలో కుటుంబాలను ఆదివారం పార్టినాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందించి పార్టి అన్ని విధాల కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తు ఆర్థికచేయూత అందిస్తుందని, మనోధైర్యంగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బాణోత్ వీర్యా, అజ్మీర బాబురావు, భూక్య వీరు, తదితరులున్నారు.



## కల్లూరులో సమాచార హక్కు చట్టంకు తూట్లు

**కల్లూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతి అక్రమాల నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచేందుకు ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సుమారుగా 15 సంవత్సరాలు క్రితం ప్రభుత్వం సమాచార కమీషన్ ప్రజలక అవగాహ న కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు సమాచారం ఇవ్వడంతో కనీసం కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డులే లేవు. బోర్డులు ఏర్పాటు చేయడంలో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీని వలన ప్రజలు సమాచార హక్కు చట్టం దరఖాస్తులు ఎవరికి చేయాలో అర్ధం కాని పరిస్థితుల్లో తికమకలో ఉన్నారు. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తులు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంకతో దరఖాస్తులను తీసి పంపించడం లేదా సమాచారం లేదని చెప్పడం సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం జరుగుతుంది. కల్లూరు మండలంలోని కొన్ని కార్యాలయాల్లో రెండు మూడు నెలలైనా కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నవి. జిల్లా పాలనాధికారులు తమ జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలలో కూడా సమాచార హక్కు చట్టం అమలుతీరు మీద చర్చించిన ఆనవాళ్ళు కూడా లేదు. ఈ చట్టం పకట్బంధీగా అమలయ్యేలా ప్రభుత్వం రాష్ట్ర కమీషన్ స్పందించి చట్టం పారదర్శకంగా అమలుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలకు చట్టం పట్ల అవగాహన, శిక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## వారాబంధీపై సాగుకు సాగర్ నీరు

**కల్లూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని యాసంగి వరి పంట సాగుకు డిసెంబర్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 23 వరకు 8 విడతలుగా సాగర్ నీరును అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని కల్లూరు ఎన్ఎస్పి ఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయకట్టు పరిధిలోని 33 వేల 700 ఎకరాల్లో పంట సాగవుతుందని పంట సాగుకు విడతల వారీగా సాగు నీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధమైనట్లు ఈఈ తెలిపారు. సాగునీరు పొదుపుగా వాడుకునేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నీరు వృధా చేయరాదని పొదుపుగా వాడుకోవాలని ఆయకట్టు పరిధిలో రైతులకు అవగాహన సదస్సులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై రైతులు సహకరించాలని కోరారు.



## మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

### వీసిక్స్, వెలుగు చైర్మన్ వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ మురళీ

**సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**

మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని వి6 , వెలుగు చైర్మన్ జి. వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎ. మురళీ లు అన్నారు. సత్తుపల్లి సమీపంలోని కొత్తూరు ఉమా మహేశ్వరరావు తోటలో ఆదివారం మాలల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ కార్యక్రమంలో వారు వీడియో కాన్ఫరెన్స్ కాల్లో మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాక్షించారు. అనంతరం సత్తుపల్లి మాల మహానాడు సీనియర్ సిటిజన్ పిల్లి సర్వేశ్వరరావు మాట్లాడుతూ 1984లో తాను మొదలు పెట్టిన మాల మహానాడు కార్యక్రమం నేటికి తెలుగు రాష్ట్రాలలో కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాలమహానాడు ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పీవీ రావును కలిసి నడిచామని తన జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అలాగే మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ ఆయనతోపాటు టిపిసీసీ అధికార ప్రతినిధి కోటూరు మానవతారాయ్, పే బ్యాక్ టూ సొసైటీ ఫౌండర్ జంగం లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు గొంతేటి వీరభద్రం, మత్త మాల ప్రసాద్, కవులు, రచయితలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ సంఘాల వారు మాట్లాడుతూ ఎటువంటి సందర్భాలలోనైనా సమస్యలు ఎదుర్కొనేందుకు మాలలు సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. పేద మాల విద్యార్థులకు ఆర్థికంగాను, విద్యారంగంలోనూ తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐజేయు జర్నలిస్టు యూనియన్ డివిజన్ నాయకులు బివి. రామారావు, పిల్లి సురేష్,పీఆర్టీయు రాష్ట్ర నాయకులు పిల్లి మల్లిఖార్జున్, రామకృష్ణ, చిరంజీవి, గురవయ్య, విజయ్, రాము, ఆనంద్,, చందు, కామేశ్వరరావు, లాయర్ సుదర్శన్, ఏషియా, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ '

### ఇంటింటికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు వివాహానికి ఆర్థికంగా చే యూతనందించే కళ్యాణ లక్ష్మీ పథకం చిరకానుకగా ముఖ్య మంత్రి కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పట్టణ మరియు గ్రామాలలో నివశించే నిరుపేద కుటుంబాలకు అందిస్తున్నటు వంటి ఈ బృహోత్తర పథకం ఆడ పడుచులకు వరం లాంటిదని, ఈ కానుకతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చుతో చీరలను కానుకగా అందిస్తూ తన ఉధారతను చాటుకుంటున్నారు. వేంసూరు మండలంలోని వేంసూరు, బీరాపల్లి, కల్లూరుగూడెం, మర్లపా డు,రాజుపాలెం, తదితర గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కళ్యాణ లక్ష్మీ పథకం తో పాటు షాదీ ముభాకర్ మరియు సీఎం సహాయ నిధి కింద మంజూరైనటువంటి చెక్కులను పైన తెలిపిన గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేయడం జరిగింది. ఈ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో సాహసోపేతంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంజూరైనటువంటి పథకాలను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు అందజేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్ను ఆశీర్వదించి ఆధరించాలని కోరారు. పై గ్రామాలలో చెక్కులు పంపిణీ చేసేందుకు వెళ్లినటువంటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప గుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎండివో వీరేశం, సీఐ హనోక్, ఎస్ఐ సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మన గ్రామాన్ని, మనమే అభివృద్ధి చేసుకుందాం

**దంతాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**

స్వగ్రామమైన మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని కన్న ఊరుపై మమకారంతో గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ తన వంతు సహకారం అందిస్తున్నారు. ఈ మధ్యకాలంలో గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి కాలువ నుండి మర్రి కుంట వరకు రైతుల పంట పొలాలకు పంట కాలువ త్రవ్వించారు. గ్రామంలో ప్రజల కోరిక మేరకు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఇతర ప్రాంతాల నుండి గ్రామంలోకి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో వాటి మరమ్మత్తుల పనులు చేపట్టారు. అలాగే ప్రజలు నిత్యం ఇబ్బందులు పడే త్రాగు నీటి



సమస్యను కూడా పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు ఆజాద్ చంద్రశేఖర్ చేస్తున్న కృషిపై హర్షం వ్యక్తం చేసు_న్నారు. అనంతరం వార్త ప్రతినిధితో ఆజాద్ మాట్లాడుతూ బీరిశెట్టిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామం వైపుగా తీసుకెళ్లేందుకు గ్రామ కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఆ కమిటీ ద్వారా గ్రామంలో ఉన్న సమస్యలను దశల వారిగా అందరి సహకారంతో పరిష్కారం చూపుతామని, దీనికి తోడు ప్రభుత్వ సహకారం కూడా ఉన్నట్లయితే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## ఏఐకెఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:**

ఈనెల15న తొర్రూరు పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని



ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలో వివిధ గ్రామాలలో గోడపత్రికల ఆవిష్కరణ ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాలకులు అనుసరిస్తున్న దోపిడి ఆర్థిక విధానాల వలన దేశంలో వ్యవసాయరంగం రోజురోజుకు తీవ్రసంక్షోభంలోకి కూరుకపోయిందని, దేశప్రజలకు తిండిగింజలను అందించే రైతు నేడు బహుళజాతి కంపెనీల కుట్రలకు బలవుతున్నాడని ఆవేధన వ్యక్తం చేశారు. రైతుకడుపు నింపే రైతుహక్కుల కోసం పోరాడే ఏఐకెఎంఎస్ నిర్మాణ జనరల్ కౌన్సిల్లో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో లాలా, మంగిలాల్, హరి, రాందాస్, శ్రీను, తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 11**

తల్లాడలోని జిఎన్ఆర్ గార్డెన్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులు రఫీ–సుల్తానాలను పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అసోసియేషన్ నాయకులు షేక్ హమీద్, టి బాబు, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు షేక్ జమాల్, జర్నలిస్టులు ఎండి బహదూర్, కే సురేందర్రెడ్డి, సీతారాములు, ఎం అప్పిరెడ్డి, పైడిపల్లి జగన్, షేక్ షఫీ, షరాబు మణికంఠ, వెంకటరెడి ఆశీర్వదించారు.

## గిరిజన జర్నలిస్టులకు ఐటిడిఎ రుణాలు ఇవ్వాలి

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గిరిజన జర్నలిస్టులందరికీ ఐటిడిఎల ద్వారా ఎలాంటి షరతులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని ట్రైబల్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు బానోతు వెంకన్న డిమాండ్ చేసారు. మండలంలోని సీతానాగారం శివారు భీమునిపాదం పర్యాటక ప్రదేశంలో ఆదివారం నిర్వహించిన జిల్లా ట్రైబల్ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన గిరిజన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మానుకోట జిల్లా కేంద్రంలో జర్నలిజం కోర్సుల కొరకు ప్రత్యేక కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు టిజ్ల్యుజెఎ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా సంఘ ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. అంతకు ముందు సంఘం ప్రతినిధులు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కొమురంభీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవి, లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు రాము, శ్రీనివాస్, బాలాజీ, మహేందర్, మురళి, నరసింహ, రాజు, మోహన్, హుసేన్, యాకుబ్ పాల్గొన్నారు.







## ఆసరా పెన్షన్ల మొత్తాన్ని పెంచాలి

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

ఆసరా పథకం కింద ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల పెన్షన్ల మొత్తాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్



గుగ్గిళ్ల పీరయ్యమాదిగ డిమాండ్ చేసారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసరా లబ్ధిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్‌ను రూ.6వేలకు, ఇతర పెన్షన్లను రూ.3016లకు పెంచాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఎమ్మార్పీఎస్ అధినేత, మంద కృష్ణమాదిగ, విహెచ్‌పిఎస్‌ల పోరాటాల ఫలితంగా దివ్యాంగుల కొరకు ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకు ఉద్యమించాలి

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

ఆదివాసీల హక్కుల రక్షణ కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. గూడూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల మనుగడ కొరకు, వారి హక్కుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన గిరిజన చట్టాలను అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. ఏజెన్సీలో 1/70, పెసా, ఆర్ఓఎఫ్ఆర్ చట్టాలను, జిఒనం.3 సక్రమ అమలు కొరకు ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో స్థిరపడిన వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని, ఏజెన్సీలో కొనసాగుతున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలను తొలిగించాలని డిమాండ్ చేసారు. ఆదివాసీల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 15న ఆదివాసీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, అదే రోజు కొత్తగూడ, గంగారం, బయ్యారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఆదివాసీ నాయకులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పెద్దెత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, బుచ్చిరాములు, ఎ ర్రయ్య, వీరస్వామి, రామయ్య, వీరస్వామి, రజిని, శ్రీను, నాగేష్ పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

*పాలకుర్తి, డిసెంబరు11 ప్రభాతవార్త :*

ఈనెల 13నుంచి 16వరకుజరగబోయే ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుదీప్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి విద్య వ్యతిరేక విధానాలను అవలంభిస్తు నూతన విద్యావిధానం తీసుకవచ్చి కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని విద్యను నాశనం చేసే ప్రయత్నంలో ప్రక్రియ జరుగుతుందన్నారు. విద్యార్థి లోకం గ్రహిస్తుందని అనేక సమస్యలను ఇపనపటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందాయని మరోవైపు నూతన విద్యావిధానం పేరుతో భ్రష్టు పట్టిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం కోసం ఈ మహాసభలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విగ్నేష్, పవన్, సుశాంత్, రాజు, శోభ, రత్నకుమార్, సాయిచరణ్ పాల్గొన్నారు.

## జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా గాదె పృథ్వి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

జనసేన పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా గాదె పృథ్వి నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆదివారం పృథ్వి మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర ఇన్‌చార్జి నేమురి శంకర్‌గౌడ్ తనను నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ప్రకటించారని తెలిపారు. అధినేత ఆశీస్సులతో గత స్థానిక సంస్థల ఎన్నికలలో స్టేషన్‌ఘన్‌పూర్ జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి పోటీచేసి తాను మూడవ స్థానంలో ఉన్నానని, రాబోయే సాధారణ ఎన్నికల్లో పోటీచేసే స్తానని పృథ్వి తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషిచేస్తానని, తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన అధినేత పవన్‌కళ్యాణ్‌కు, శంకర్‌గౌడ్‌కు, సహకరించిన ప్రతీ ఒక్కరికి పృథ్వి కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులైన గిరిజనులందరికి గిరిజనబంధు వర్తింపచేయాలి

*గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు మాత్రమే గిరిజనబంధు వర్తింపచేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం సరికాదని, గిరిజన బంధుపథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి మూడు నెలలు గడుస్తున్నాయని తక్షణమే పథకాన్ని ప్రారంభించి అర్హులైన అందరికి గిరిజన బంధు వర్తింపచేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వర్తకసంఘభవన్‌లో ఆదివారం నిర్వహించిన మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దళితులకు అమలు చేసిన విధంగానే భూమిని కొలబద్దంగా కాకుండా ఆదాయాన్ని కొలమానంగా తీసుకొని అర్హులైన గిరిజనులందరికి బంధుపథకాన్ని తక్షణమే ప్రారంభించి 10లక్షల రుణాలను అందించి ఆదుకోవాలన్నారు. అనేక పోరాటాలు చేసి దక్కించుకొని సాగుచేసుకుంటున్న గిరిజనసాగుదారులకు హక్కుపత్రాలను అందించాలని, లేని యెడల మరోపోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటి, బయ్యారంలో ఉక్కుపరిశ్రమను నెలకొల్పుతామని హామీచ్చి ఎనిమిదేండ్లు గడుస్తున్నా నేటికి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గిరిజనులను బలవంతంగా నెట్టివేయాలనే లక్ష్యంగా అటవీసంరక్షణ నియమాలు2022 అమలు చేయాలనే కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. భూక్య శివకృష్ణ, కేలోత్‌బాల, ధరావత్‌లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి భూక్యవీరభద్రం, జిల్లా అధ్యక్షులు ఆంగోత్‌వెంకన్న, మండల కార్యదర్శి భూక్యహరినాయక్, బాణోత్ వెంకన్న, కిషన్, శాంతికుమార్, శ్రీను, పూల్‌సింగ్, రాంబాబు, వీరన్న, తదితరులున్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*



మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండా పంచాయతి శివారులోని సోమ్లాతండాకు చెందిన బోడ చక్రుకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ లబ్దిదారుడికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల వైద్య ఖర్చుల కొరకు సిఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయమందించడం హర్షణీయమన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా సాయమందించేందుకు కృషి చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బోడ బాలు, ఒగ్గుల విజయ్, నాయిని అయిలయ్య, బోడ గోపి పాల్గొన్నారు.

## బయ్యారంలో టపాసులు కాల్చిన కాంగ్రెస్ కార్యకర్తలు

*బయ్యారం డిసెంబరు 11ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా తిరిగి అదిష్టానం జె. భరత్‌చందర్‌రెడ్డినే నియ మించడంతో బయ్యారంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు ఆయన మద్దతు దారులు ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంబాలముసలయ్య, నాయిని శ్రీనివాసరెడ్డి గట్ల గణేష్ ,సొసైటి డైరెక్టర్ కేతమల్లు,వడ్లమూడి సురేష్ ,సీతారామయ్య,ఎంపిటిసి భూక్యాలక్ష్మి ,సుదాకర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

